

# మనం

తూర్పు పశ్చిమ, కృష్ణ జిల్లాలు

శనివారం 26 - 04 - 2025

4 పేజీలు



## ముఖ్యమంత్రి చంద్రబాబును కలసి పలు సమస్యలను వారి దృష్టికి తీసుకు వెళ్లిన ఎన్టీఆర్ జిల్లా పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం



జగ్గయ్యపేట ఏప్రిల్ 25 మనం న్యూస్జగ్గయ్యపేట నియోజకవర్గం లోని పలు సమస్యలను తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో వెలగపూడి సచివాలయంలో ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీ మంత్రి నెట్టెం శ్రీరఘురామ్ ప్రత్యేకంగా సమావేశమై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్లారు.జగ్గయ్యపేట–ముక్త్యాల వెళ్లే రహదారికి మధ్యలో వున్న పాలేటి బ్రిడ్జి గత సంత్సరం కురిసిన భారీ వర్షాల వల్ల దెబ్బతింది, దాని స్థానంలో హైలెవెల్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని కోరారు.ముక్త్యాల– మాదిపాడు మధ్యలో కృష్ణా నదిపై నిర్మితమవుతున్న బ్రిడ్జికి ఖమ్మం నుంచి గండ్రాయి, జగ్గయపేట, ముక్త్యాల వరకు ఖమ్మం నేషనల్ హైవేకి కలిపి, మాదిపాడు నుంచి సత్తెనపల్లి దగ్గర వున్న నేషనల్ హైవేకి కనెక్ట్ చేయాలని కోరారు. తమ అవసరాలకు ఉన్న ఆస్తులను అమ్ముకోలేక, తనఖా పెట్టుకోలేక, ఆస్తులు ఉండి, ఉందో లేదో తెలియక ఇబ్బంది పడుతోన్న ఇనాం భూముల యజమానుల సమస్యను శాశ్వత హక్కు కల్పించి వారి భూములపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేయాలని కోరారు. జగ్గయ్యపేట నియోజకవర్గ ప్రజల దశాబ్ద కల అయిన ముక్త్యాల ఎత్తిపోతల పథకాన్ని త్వరితగతిన ప్రారంభించాలని కోరారు, ఈ పథకం ద్వారా జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాల్లోని 38,627 ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని మరియు 30 గ్రామాలకు త్రాగునీటిని అందించడం జరుగుతుందని గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఈ పథకానికి నిధులు ఇచ్చి శంకుస్థాపన చేశామనితర్వాత వచ్చిన జగన్ ప్రభుత్వం జగన్ ప్రభుత్వం అటకెక్కిచ్చిందని ఈ సందర్భంగా సీఎం దృష్టికి రఘురాం తీసుకొచ్చారు. అలానే ఎన్టీఆర్ జిల్లాలోని పలు సమస్యలు రాజకీయపరిస్థితులనుముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి నెట్టెం రఘురాం వివరిస్తూ సమగ్ర నివేదికను అందించారు.

## 9 నెలల కాలంలో రూ. 100 కోట్ల నిధులతో పిఠాపురం అభివృద్ధి

- ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- పిఠాపురం పర్యటనలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్

గొల్లప్రోలు ఏప్రిల్ 25 మనం న్యూస్.గడచిన 9 నెల కాలంలో పిఠాపురం నియోజక వర్గంలో దాదాపు రూ. 100 కోట్ల పైబడి నిధులతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలోని కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ తెలిపారు. శుక్రవారం పవన్ కళ్యాణ్ పిఠాపురంలో పర్యటించి పలు శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లలో పాల్గొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. పిఠాపురం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఏరియా ఆసుపత్రిగా అభివృద్ధి చేసేందుకు రూ.34 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేయడం జరిగిందని, తద్వారా రెండు కొత్త బ్లాకులు మరియు ఒపీ వార్డు, మార్చురీ వార్డు, డయాలసిస్ మరియు బ్లడ్ బ్యాంక్, ఆధునాతనిక మెషీన్లు, ఆసుపత్రికి 66 కొత్త పోస్టులు మంజూరు చేయడం జరిగిందన్నారు. నూతనంగా డెర్మటాలజీ, ఇఎన్టి, ఆప్తమాలజీ, రేడియాలజీ పాతాలజి ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సామాన్య ప్రజలు తక్కువ ఖర్చుతో వివాహాలు జరుపుకునేందుకు అవకాశం కల్పిస్తూ... రూ.2 కోట్ల అంచనా వ్యయంతో టిటిడి కళ్యాణ మండప నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని, చేబ్రోలు గ్రామంలోని 150 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ సీతారామస్వామి దేవాలయంలో కాలక్షేప మందిరం మరియు రథశాల





నిర్మాణానికి రూ.48 లక్షల అంచనా వ్యయంతో శంకుస్థాపన కార్యక్రమం చేయడం జరిగిందన్నారు. గొల్లప్రోలు మండలంలోని సుమారు 225 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ సీతారామస్వామి దేవాలయంలో ప్రాకార మండప నిర్మాణానికి రూ.1 కోటి 32 లక్షల అంచనా వ్యయంతో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని తద్వారా వేలాది మంది భక్తులకు సౌకర్యాలు కల్పిస్తామన్నారు. నియోజకవర్గంలోని 3,456 మంది మహిళలకు రూ.8.64 కోట్ల విలువైన కుట్టు మిషన్లను నేడు పంపిణీ చేయడం జరిగిందన్నారు. రైతులకు రూ.26 లక్షల వ్యయంతో 2 వేల టార్పాలిన్ లు ఉచితంగా అందజేయడం చేయడం జరిగిందన్నారు. రైతులకు 103 పరికరాలను (14 రోటవేటర్లు, 39 పవ టిల్లర్లు, 50 స్ప్రేయర్లు) రైతులకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా, పిఠాపురం నియోజకవర్గంలో రూ.18.02 కోట్ల విలువ గల 31 కిలోమీటర్ల పొడవైన 276 సీసీ రోడ్లు, రూ.3 కోట్ల వ్యయంతో నిర్మించిన 5 కిలోమీటర్ల మేర బిటీ రోడ్లు, రూ.8.68 కోట్ల అంచనా వ్యయంతో 431 గోకులాలను నేడు ప్రారంభించడం జరిగిందన్నారు. జగ్గయ్య చెరువు కాలనీ అభివృద్ధికి రూ. 1కోటి రూపాయలు, నియోజకవర్గంలో రక్షిత త్రాగు నీటి సరఫరా, రోడ్లు మరియు డ్రైన్ల నిర్మాణం, వీది దీపాల నిర్వహణ మరియు పార్కుల అభివృద్ధి కొరకు పిఠాపురం మున్సిపాలిటీ కి రూ. 3 కోట్ల రూపాయిలు, గొల్లప్రోలు నగర పంచాయతీకి రూ.1 కోటి రూపాయిల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. పిఠాపురం నియోజక వర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు, చేపట్టనున్న కార్యక్రమాల ప్రణాళికలను వివరించారు.

## పహాల్గాం ఉగ్రదాడులకు నిరసనగా మంత్రి నాదెండ్ల ఆధ్వర్యంలో మానవహారం






విజయవాడ ఏప్రిల్ 25 మనం ప్రతినిధిపహల్గాం ఉగ్రదాడులను ఖండిస్తూ, దాడిలో అమాయకంగా ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం వ్యక్తం చేస్తూ జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో విజయవాడ పాత బస్టాండ్, ఏలూరు రోడ్డులో మానవహారం నిర్వహించబడింది.

**ఈ కార్యక్రమంలో నేతలు సామినేని ఉదయభాను, అమ్మిశెట్టి వాసు, మండలి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.**

ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, "ఉగ్రవాదులు అమాయక పౌరులను లక్ష్యంగా చేసుకుని దాడులు చేయడం దుర్మార్గం అని పేర్కొన్నారు. జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు మూడు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. బాధిత కుటుంబాలకు మేమంతా అండగా నిలుస్తాం. జనసేన పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి కృషి చేస్తోంది," అని పేర్కొన్నారు.పవన్ కళ్యాణ్ , నెల్లూరు జిల్లా కావలిలో ఉగ్రదాడిలో మరణించిన జనసేన కార్యకర్త మధుసూదనరావు గారి భౌతికకాయాన్ని సందర్శించగా, అతని భార్య చెబుతున్న తీరును విన్నప్పుడే కన్నీరు ఆగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. "ఇలాంటి ఘటనల సమయంలో మనం ఐక్యంగా ఉండాలి. భారతీయులుగా బాధితులకు భరోసా కలిగించాలి. ఈ దుశ్చర్యలకు కేంద్ర ప్రభుత్వం తగిన బుద్ధి చెబుతుంది. ఇప్పుడు రాజకీయాలు, కులాలు, మతాలు చూసే సమయం కాదు. మనం భారతీయులం, ఒకటిగా నిలబడాలి," అని పిలుపునిచ్చారు.జనసేన పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కొవ్వొత్తుల ర్యాలీలు, మౌన దీక్షలు, మానవహారాలు నిర్వహించబడ్డాయి. ప్రజల భద్రత విషయంలో ప్రభుత్వం రాజీ పడదని, నిఘా వర్గాల సమాచారం మేరకు తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.

పహల్గాం ఉగ్ర దాడిని నిరసిస్తూ, ఆ దాడిలో మృతులకి సంతాప సూచకంగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపు మేరకు ఈ రోజు ఉదయం విజయవాడలో మానవ హారం కార్యక్రమం నిర్వహించారు. ఏలూరు రోడ్డులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. పార్టీ నేతలు సామినేని ఉదయ భాను, అమ్మిశెట్టి వాసు, మండలి రాజేష్, అక్కల గాంధీ, రావి సౌజన్య, మల్లెపు విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడలో అనధికార విదేశీ మద్యం నిల్వలు ఒకరు అరెస్ట్





విజయవాడ, ఏప్రిల్ 25 మనం బ్యూరో విశ్వసనీయ సమాచారం ఆధారంగా, మల్టీ జోన్– మంగళగిరికి చెందిన ఎన్ఫోర్స్‌మెంట్ సూపరింటెండ్ సి. మధు బాబు ఆధ్వర్యంలో, విజయవాడ వెస్ట్ ఎక్సైజ్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ, సిబ్బంది సహకారంతో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో అనేక రాష్ట్రాలు, విదేశీ బ్రాండ్లతో కూడిన స్కాచ్ మద్యం నిల్వలు వెలుగులోకి వచ్చాయి.ఈ దాడిలో 123 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. ఇవి 30 మిల్లీలీటర్ల నుండి 2 లీటర్ల వరకు వివిధ పరిమాణాలలో ఉన్నాయి. స్వాధీనం చేసుకున్న మద్యం బ్రాండ్లు గోవా, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు మలేసియా, సింగపూర్ వంటి విదేశాల నుండీ తీసుకువచ్చినవిగా గుర్తించారు. ఈ మద్యం నిల్వను విజయవాడ వెస్ట్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని నున్న రోడ్‌లోని తోటవారి వీధిలోని శ్రీ కృష్ణ రెసిడెన్సీలో ఉన్న ఓ గృహంలో గుర్తించారు. చట్టపరమైన నోటీసు జారీ చేసి ఇంట్లో సోదా నిర్వహించి ఒక మహిళను అరెస్ట్ చేశారు.ప్రాథమిక విచారణలో, ఆమె అనేక ప్రాంతాలు సందర్శించినప్పుడు ఈ మద్యం కొనుగోలు చేసి ఇంట్లో నిల్వ చేసిందని అంగీకరించింది. ఆమె ఒక వివాహాలు, ఇతర ప్రైవేట్ ఈవెంట్లకు ఈవెంట్ మేనేజర్‌గా పని చేస్తూ, అలాంటి సందర్భాల్లో విజయవాడలోని ఎలైట్ వర్గాలకు మద్యం సరఫరా చేస్తుందని వెల్లడించింది. ఎక్సైజ్, జిఏడి ( రాజకీయం) శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా ఆదేశాల మేరకు, ఎక్సైజ్ కమిషనర్ నిషాంత్ కుమార్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ పర్యవేక్షణలో నిర్వహించబడింది. ఈ కేసు విజయవాడ వెస్ట్ ఎక్సైజ్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ ద్వారా మల్టీ జోన్–, ఎస్.టి.ఎఫ్., మంగళగిరి మార్గదర్శకత్వంలో నమోదు చేయబడింది. మరింత దర్యాప్తు కొనసాగుతోంది.

## రూ. 100 కోట్ల లిక్కర్ స్కాం ముడుపులకే ఊచలు లెక్కేట్టించిన ఈడి, రూ. 3,200కోట్ల స్కాం పై ఊరుకుంటుందా?



భీమవరం,ఏప్రిల్ 25,మనం బ్యూరో :మద్యం వ్యాపార లావాదేవీల కుంభకోణంలో రూ. 100 కోట్ల ముడుపుల స్కామ్ జరిగిందనే ఆరోపణలపై ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, అలాగే తెలంగాణ బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత లను ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్( ఈడి) జైలుకు పంపించిన విషయం తెలిసిందే. ఈ తరుణంలో ఏపీ లో లిక్కర్ స్కాం రూ. 3,200 కోట్లు జరిగినట్లు దర్యాప్తు సంస్థ సిట్ నిర్ధారణ చేసిన విషయం తెలిసిందే. ఈ స్కామ్ అంతా 2019– 2024 సంవత్సరాల మధ్య వైసీపీ ప్రభుత్వంలో జరిగిందని, మొదటి లబ్దిదారుల వివరాలు,అంతిమ లబ్దిదారుని వివరాలు కూడా సిట్ తేల్చిన విషయం తెలిసిందే.

**రంగంలోకి ఈడి దిగుతుందా లేక సిట్ దర్యాప్తుతో తూ.. తూ..మంత్రం చేసేస్తారా?**

కేవలం 100 కోట్ల రూపాయలు మద్యం ముడుపుల కుంభకోణంలో ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్, తెలంగాణ ఎమ్మెల్సీ కవిత లను జైలుకు పంపించిన తరుణంలో ఏపీ లో ఏకంగా రూ. 3,200 కోట్లు మద్యం కుంభకోణం జరిగి నట్లు సిట్ దర్యాప్తు సంస్థ ఇప్పటికే నిర్ధారించిన నేపథ్యంలో కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడి ఢిల్లీ, తెలంగాణ మద్యం కుంభకోణాలు మాదిరిగా రంగంలోకి దిగుతుందా? ఆ మాదిరి గానే నిందితుడిని జైలుకు పంపుతుందా? లేక మవు నం వహిస్తుందా లేక సిట్ సంస్థ దర్యాప్తుతో తూ.. తూ మంత్రంగా మమ అనిపించేస్తుందా,లేదా కేసు ను నీరుగార్చేస్తారా అనేఅనుమానాలుప్రజల్లోవ్యక్తంఅవుతున్నాయి.ఎక్కడ చుసిన ఇదే విషయం పై చర్చోప చర్చలు నడుస్తున్నాయి. అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయాలు ఎలా ఉంటాయనేది వేచి చూడాల్సిందే మరి.

## మాజీ సర్పంచ్ సోమయ్య కుటుంబ సభ్యులకు ఐదు లక్షల ఆర్థిక సహాయం అందించిన మంత్రి పార్థసారధి.



ఆగిరిపల్లి, ఏప్రిల్ 25 (మనం న్యూస్ ): రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన చిన్న ఆగిరిపల్లి మాజీ సర్పంచి బడుగు సోమయ్య కుటుంబ సభ్యులకు రాష్ట్ర గృహ నిర్మాణం మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి బాసటగా నిలిచారు. ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన సోమయ్య కుటుంబ సభ్యులను గురువారం రాత్రి చిన్నగిరిపల్లిలోని ఆయన స్వగృహానికి విచ్చేసి మంత్రి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. కార్యకర్తల కుటుంబ బాధ్యతతో పాటు ఆరోగ్య భద్రత కూడా ప్రభుత్వానిదేనన్నారు. పార్టీ నుండి ఆర్థిక సహాయం అందిస్తానని భరోసా ఇచ్చిన మంత్రి పార్థసారధి సోమయ్య కుటుంబ సభ్యులకు ఐదు లక్షల రూపాయల చెక్కును అందజేశారు.20 సంవత్సరాల పాటు తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవలు చేసిన సోమయ్య మృతి పార్టీకి తీరని లోటని, క్రమశిక్షణ కలిగిన కార్యకర్త ను దేశం పార్టీ కోల్పోయిందని, పార్టీ చేపట్టిన ప్రతీ కార్యక్రమంలో క్రమం తప్పకుండా పాల్గొనే వారన్నారు. ఈ సందర్భంగా సోమయ్య కుటుంబ సభ్యులు మంత్రి పార్థసారథి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులతో పాటు బిజెపి జనసేన నాయకులు పాల్గొన్నారు.

## కొల్లేరు పై సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు



కైకలూరు ఏప్రిల్ 25 మనం ప్రతినిధి ఈరోజు కొల్లేరు పై సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు చేసిందని శాసనమండల సభ్యులు జయమంగళ వెంకటరమణ తెలిపారు కొల్లేరు సరిహద్దులపై మరోసారి పరిశీలన జరపాలని సెంట్రల్ ఎంఫర్డ్ కమిటీ జస్టిస్ బీ ఆర్ గవాయ్ ధర్మాసనం ఆదేశించిందని అన్నారు కొల్లేరు వన్యప్రాణుల అభయారణ్యం పై తనిఖీ చేయాలని కేంద్ర సాధికార కమిటీకి ఆదేశం. కొల్లేరు ప్రస్తుత పరిస్థితులపై నివేదిక ఇవ్వాలని సిఇసి కి ఆదేశాలు ఇచ్చినట్లు ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ తెలిపారు

# వీధి కుక్కల నియంత్రణలో రాజమండ్రి రాష్ట్రానికి రోల్ మోడల్

- ఎబిసి సెంటర్లో రోజుకు 50 కుక్కలకు పిల్లలు పుట్టకుండా ఆపరేషన్లు
- ప్రతినెలా మొదటి శనివారం 200 కుక్కలకు యాంటి రేబీస్ వాక్సినేషన్
- రేబీస్ రహిత రాజమండ్రికి కృషి చేస్తున్నాం
- రూ.60 లక్షలతో నిర్మించిన సెంటర్ ను 27న ప్రారంభిస్తున్నాం
- భర్త చనిపోతే వెంటనే భార్యకు కొత్త పెన్షన్
- రాజమండ్రిలో సుమారు 500 మందికి కొత్త పెన్షన్లు మంజూరు
- అర్హులైన వారు సచివాలయానికి వెళ్ళి నమోదు చేసుకోండి
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్
- క్వారీ మార్కెట్ సెంటర్ లోని ఎబిసి సెంటర్ సందర్శన





రాజమహేంద్రవరం, మనం న్యూస్, ఏప్రియల్ 25 :వీధి కుక్కల నియంత్రణలో రాజమండ్రి ఎబిసి సెంటర్ రాష్ట్రానికే రోల్ మోడల్ అని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. క్వారీ మార్కెట్ సెంటర్ లోని ఎబిసి సెంటర్ ను శుక్రవారం ఆయన తెలుగుదేశం పార్టీ నాయకులు, నగర పాలక సంస్థ అధికారులతో కలిసి సందర్శించారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు. రాజమండ్రి నగరంలో వీధి కుక్కల బెడద లేకుండా చేసేందుకు 101 కెనాల్స్ ద్వారా కుక్కల నియంత్రణకు అధికారులు చర్యలు చేపట్టారని తెలిపారు. గతంలో ఇన్ని కెనాల్స్ లేవని కూటమి అధికారంలోకి రాగానే ఎక్కడికక్కడ వీటి సంఖ్య పెంచామని ఆయన చెప్పారు. ఎబిసి సెంటర్ లో అన్ని మౌళిక సదుపాయాలు, వైద్య సిబ్బంది ఉన్నట్లు ఆయన చెప్పారు. మిగతా కార్పొరేషన్లలో ఇలా చేసినా రాజమండ్రి ఎబిసి సెంటరులో మాత్రం కుక్కల నియంత్రణకు అద్భుతమైన రీతిలో చర్యలు చేపట్టామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. గతంలో ఒక ఆపరేషన్ థియేటర్ ద్వారా రోజుకు 20,25 కుక్కలకు పిల్లలు పుట్టకుండా ఆపరేషన్లు చేసేవారని సమస్య తీవ్రతను గుర్తించి ప్రస్తుతం రెండవ ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేసి తద్వారా రోజుకు 50 వీధి కుక్కలకు బర్త్ కంట్రోల్ ఆపరేషన్లు చేస్తున్నారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వివరించారు. ఇక్కడి కుక్కలను అధికారులు, సిబ్బంది చాలా బాగా చూసుకుంటున్నారని,తిండి, తాగు నీరు ఇస్తున్నారని అభినందించారు. నగరంలో సుమారు 20 వేల వీధి కుక్కలు ఉన్నాయని, వాటి సంఖ్య పెరగకుండా, మరో వైపు వాటివల్ల ప్రజలకు ప్రమాదం లేకుండా చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. దీనిలో భాగంగా ప్రతినెలా మొదటి శనివారం 200 కుక్కలకు యాంటి రేబీస్ వాక్సినేషన్ చేస్తున్నారని చెప్పారు. వేసవికాలంలో ప్రజలపై వీధి కుక్కల దాడి తీవ్రతను గుర్తించి తగు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఒకవైపు ప్రజలను అప్రమత్తం చేస్తూ మరోవైపు కుకకలకు యాంటి రేబీస్ వాక్సినేషన్ చేయడం, ఇంకోవైపు వాటి సంఖ్య పెరగకుండా ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్లు చేయడం వంటి చర్యలు చేపట్టామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. ఎక్కడ వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉందో తమకు తెలియచేస్తే తక్షణం నివారణ చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

### రాజమండ్రి సిటీ మీలో కొత్తగా 500 పెన్షన్లు

తాము కూటమి ప్రభుత్వం సంక్షేమానికి, అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. టూరిజం హబ్ గా మార్చడం,ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇస్తున్నామనిచెప్పారు. ఇంటి పెద్ద చనిపోతే వెంటనే భార్యకు కొత్త పెన్షన్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఈ విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2003 డిసెంబర్ నుంచి అవకాశం కల్పించడంతో ఒక్క రాజమండ్రిలోనే 303 కొత్త పెన్షన్లు మంజూరు అయ్యాయని వీటిని బహుశా మే నెల నుంచి ఇచ్చే అవకాశం ఉందని చెప్పారు. ఈ విధంగా సుమారు 500 కొత్త పెన్షన్లు ఇవ్వనున్నట్లు ఆయన వెల్లడించారు. అర్హులు వెంటనే సచివాలయానికి వెళ్ళి పెన్షన్ కోసం నమోదు చేసుకోవాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కోరారు. గతంలో వైసీపీ పాలనలో ఒక్క కొత్త పెన్షన్ ఇవ్వలేదని ఆయన విమర్శించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయన వెంట ఉన్నారు.

# జగ్గయ్యపేటలో కారు బీభత్సం




ఏడుగురు దినసరి కూలీలకు గాయాలు

మెరుగైన చికిత్స కోసంఇద్దరూ విజయవాడ తరలింపు

బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్





జగ్గయ్యపేట ఏప్రియల్ 25 మనం న్యూస్ పనులకు వెళ్లేందుకు వేచి చూస్తున్న దినసరి కూలీలపైకి వేగంగా వచ్చిన కారుదూసుకు వెళ్లడంతో ఏడుగురు దినసరికార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. శుక్రవారం ఉదయం కొత్త రైతు బజార్ సెంటర్లో రోజు వారి సుతారికూలి పనులకు వెళ్లే కార్మికులు వేచి చూస్తున్న సమయంలో వేగంగా దూసుకు వచ్చిన ఓ చిన్న కారు కార్మికులను గుద్దుకుంటూ దూసుకు వెళ్లి కరెంటు స్తంభాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో ఏడుగురు కార్మికులు తీవ్రంగా గాయపడగా వారిని హుటాహుటిన జగ్గయ్యపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు వారిలోఇరువురిని మెరుగైనచికిత్స కోసం విజయవాడ తరలించారు. జగ్గయ్యపేట ప్రభుత్వ వైద్యశాలలో బాధితులను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, యువ నేత తెలుగుదేశం పార్టీనియోజకవర్గ సమన్వయకర్త శ్రీరామ్ చినబాబు పరామర్శించారు. ఉదయం 7 గంటల ప్రాంతంలో కొత్త రైతు బజార్ సెంటర్లో దినసరి పనుల కోసం వేచి చూస్తున్నకార్మికుల పైకి వేగంగా ఓ చిన్న కారు దూసుకు వచ్చి కార్మికులను గుద్దుకుంటూ ఓ కరెంటు స్తంభాన్ని గుద్దుకొని ఆగింది. ఈ ఘటనలో పనులకు వెళ్లేందుకు సిద్ధమవుతున్న కార్మికులు ఓర్సు రామకృష్ణ, బత్తుల వెంకట గురువులు, తాళ్లూరి వాసు ,బండి నాగరాజు ,కుంచపు నాగరాజు లు గాయపడ్డారు. మరోఇరువురికి స్వల్ప గాయాలయ్యాయి. వీరిలో తీవ్ర గాయాలు అయిన ఓర్సు రామకృష్ణ, బత్తుల వెంకట గురువులు మెరుగైన చికిత్స కై విజయవాడ తరలించారు.

### బాధితులను పరామర్శించినఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, యువ నేత శ్రీరాం చినబాబు

ప్రమాద ఘటనలో తీవ్రంగా గాయపడి జగ్గయ్యపేట ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాధితులను శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ హుటాహుటిన వైద్యశాలకు తరలివచ్చి పరామర్శించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. తీవ్రంగా గాయపడిన ఇరువురిని విజయవాడ తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. విషయం తెలిసి యువనేత నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త శ్రీరాం చినబాబు వైద్యశాలకు వచ్చి బాధ్యతలను వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అధైర్యపడవద్దని బాధితుల కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ మాట్లాడుతూ ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను ఆదేశించామని అలానే విజయవాడ తరలించిన వారికి చికిత్స కోసం అక్కడి వైద్యులతో మాట్లాడామని తెలిపారు. ఈ ప్రమాద ఘటనపై పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.కారు డ్రైవర్ మద్యం సేవించి ఉన్నాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# గొల్లప్రోలు రైల్వేస్టేషన్లో గంజాయి బ్యాచ్





గొల్లప్రోలు ఏప్రిల్ 25 మనం న్యూస్, ఇటీవల గొల్లప్రోలు పట్టణ పరిసరాలలో యువత మత్తుకు బానిసలుగా మారారు ప్రతిరోజు ఉదయం సాయంత్రం 18, 20. సంవత్సరా లు, నిండని యువకులు విద్యార్థులు గొల్లప్రోలు రైల్వే స్టేషన్ సమీప ప్రాంతాలలో విచ్చలవిడిగా గంజాయి మత్తులో తేలుతున్నారనిస్థానికప్రజలు ఆరోపిస్తున్నారు,ఈయువకులుపట్టణపరిసరాలనుండి సాయంత్రం6.7 గంటల నుండి రాత్రి9 గంటల వరకు అక్కడే చెంచరిస్తూ గంజాయి మత్తులో జోగుతున్నారని ప్రయాణికులు ప్రజల నుండి వినిపిస్తున్నమాటఇక్కడ రైల్వే ఉద్యోగులువారివారివిధుల్లో నిమగ్నమై అల్లరిమోకలను పట్టించుకోకపోవడంతో గంజాయి బ్యాచ్ కి రైల్వే స్టేషన్ పరిసరాలను అడ్డాగా మార్చుకున్నారని విమర్శలు బలంగా వినిపిస్తున్నాయిగంజాయిమత్తుకుఅలవాటు పడిన యువకులను చూసిన స్థానిక ప్రజలు బెంబేలెక్కి పోతున్నాముఅన్నారు దీనిపై సంబంధిత శాఖఅధికారులువైఫల్యం కారణంగానే గొల్లప్రోలులో రోజురోజుకీ యువకులు గంజాయి మత్తుకు అలవాటు పడుతున్నారని ప్రజల నుండి వినిపిస్తున్న మాట నిరంతరం ఉదయం రాత్రి గొల్లప్రోలు పోలీసులు రైల్వే స్టేషన్ పర్యవేక్షిస్తున్న యువకులకు గంజాయి పొట్లాల సప్లై ఆగలేదని ప్రాథమికంగా తెలుస్తుంది ఈ మత్తుకు బానిసలుగా మారిన యువకులు తీరు గతంలో ఎన్నో అనర్థాలకు దారి తీసింది అన్నారు దీనిపై సంబంధిత యంత్రాంగం పటిష్టమైననిఘాఏర్పాటులేక అక్రమ గంజాయిపొట్లాలవిక్రయాలు జోరు అందుకున్నాయని వినిపిస్తున్న మాట ఇకనైనా నిరోధించే దిశగా యంత్రాంగం చర్యలు చేపట్టాలని గొల్లప్రోలు వాసులు యంత్రాంగాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కోసం వచ్చిన వారికి భోజన ఏర్పాట్లు చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వట్టెం మనోహర్





జగ్గయ్యపేట ఏప్రిల్ 25 మనం న్యూస్వికలాంగ తదితర సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కోసం ప్రభుత్వ వైద్యశాల కోసం వచ్చి వేచి చూస్తున్న వారికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు వట్టెం మనోహర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున భోజన ఏర్పాట్లను చేశారు. శనివారం సర్టిఫికెట్ల వెరిఫికేషన్ సందర్భంగా వత్సవాయి మండలానికి చెందిన పలు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ఉదయం తొమ్మిది గంటల నుంచి ప్రభుత్వ వైద్యశాలకు తరలివచ్చి సర్టిఫికెట్ల పరిశీలన కోసం వేచి చూస్తున్నారు .వీరికి కనీస సౌకర్యాలు కరువయ్యాయని సౌకర్యాలు పెంచాలనివిమర్శలు ప్రతి వారం వినిపిస్తూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో సర్టిఫికెట్ల పరిశీలన కోసం వచ్చిన వారి కి జగ్గయ్యపేట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున అల్పాహారంగా భోజనం ఏర్పాటు చేసివారికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలుఅందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్ రాష్ట్ర ఎస్టీ సెల్ నాయకులు బద్రి నాయక్ , పట్టణ వైసిపి ఉపాధ్యక్షులు దివ్వెల రామారావు , పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు రామిని ఉపేందర్ రెడ్డి పట్టణ ప్రచార కమిటీ అధ్యక్షులు గోగుల వెంకయ్య, ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు గంగోలు వినోద్ మరియు కనపర్తి సత్యం, జక్కులూరి సురేష్, మార్కపూడి బాబు తదితరులు పాల్గొన్నారు.

## వేదాద్రి దేవస్థానం పూర్వ ప్రధాన అర్చకులు వేదాంత లక్ష్మీనరసింహాచార్యులు మృతి



జగ్గయ్యపేట ఏప్రిల్ 25 మనం న్యూస్ జగ్గయ్యపేటనియోజకవర్గంలోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రం శ్రీ వేదాద్రి యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి పూర్వ ప్రధానార్చకులలో ఒకరు ,ప్రస్తుత ప్రధాన అర్చకులలో ఒకరైన వేదాంతం శ్రీధరాచార్యులు తండ్రిగారైన వేదాంతం లక్ష్మీనరసింహాచార్యులు (75) శుక్రవారం ఉదయం మృతి చెందారు. గురువారం స్వల్ప అస్వస్థతకు గురైన లక్ష్మీనరసింహాచార్యులు శుక్రవారం వైద్యశాలకు వెళ్లే సమయంలో మార్గమధ్యలోనే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. లక్ష్మీనరసింహాచార్యులకు ముగ్గురు కుమారులు ఒక కుమార్తె సంతానం లక్ష్మీనరసింహాచార్యులు అంతిమ సంస్కారాలను శనివారం నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వేదాంతం లక్ష్మీనరసింహాచార్యులు మృతి వార్త తెలియగానే పలువురు ప్రముఖులు లక్ష్మీనరసింహాచార్యులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

## పెహల్గామ్ మృతులకు కొవ్వొత్తుల ప్రదర్శనతో ఘన నివాళులు

దాసు సేవాసంఘం ఆధ్వర్యంలో ఉగ్రదాడి మృతులకు ఘన నివాళులు.



జీలుగుమిల్లి,ఏప్రిల్ 25(మనం న్యూస్):దేశం మొత్తాన్ని కంటతడి పెట్టించిన జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని పెహల్గామ్ ఉగ్రదాడిలో మృతి చెందిన వారికి సంతాపం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలోని రామన్నపాలెం దాసు సేవాసంఘం ఆధ్వర్యంలో గురువారం రాత్రి కొవ్వొత్తులు ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా దాసు సేవాసంఘం నాయకులు మాట్లాడుతూ పెహల్గామ్ లో అతి దారుణంగా, అన్యాయంగా పర్యాటకులను ఉగ్రవాదులు కాల్చి చంపడం పిరికిపంద చర్య అని అన్నారు. భారతదేశం శాంతి,సహనాలకు మారుపేరు అని ఇలాంటి పిరికిపందల చర్యలకు దేశం భయపడదని అన్నారు. ఇంత దారుణానికి ఒడికట్టిన ఉగ్ర మూకలకు గుణపాఠం తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాముల వరప్రసాద్,నేలటూరి సత్యం, ఉర్ల బాబి,గడ్డం పండు,జెట్టి సత్యనారాయణ,బట్టు కృష్ణ, పాముల లక్ష్మి,కళ్యాణి,పోలుకొండ నరసింహ,వీర్నాల విద్యాసాగర్ తదితరులు నివాళులు అర్పించారు.

## గిరిజనులు సాగు చేస్తున్న భూములలో సాగు నమోదు చేయాలి.

రీ సర్వే గ్రామసభలో ఆర్ డి ఓ కు సిపిఎం బృందం వినతి...



పోలవరం, ఏప్రియల్ 25(మనం న్యూస్): ఏజెన్సీ ప్రాంతంలో గత 35సంవత్సరాలుగా సాగు చేస్తున్న భూములలో గిరిజనులకు సాగు నమోదు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కారం భాస్కర్ అన్నారు. శుక్రవారం మండలం లోని నాగంపాలెం రీ సర్వే గ్రామసభలో సిపిఎం బృందం జంగారెడ్డిగూడెం ఆర్డిఓ యం.వి.రమణకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కారం భాస్కర్ మాట్లాడుతూ ఆదివాసీ గిరిజనులు సాగుచేస్తున్న ఎల్ టి ఆర్, 1/0చట్టభూములకు 1అడంగల్ లో నమోదు చేయాలనీ సూచించారు. సాగుదార్లందరికి హక్కు పట్టాలు, పాస్ పుస్తకాలు ఇవ్వాలన్నారు. మండలంలోని కోయనాగంపాలెం గ్రామస్తులు నాగంపాలెం రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబర్లు165,166/1,166/2,166/3,166/4,169/4,171/2,171/5,172/5,172/6,180/1,180/2,181/1,182/2లలో మొత్తం య 49.03సెంట్ల భూమిలో గత 35 సంవత్సరాలుగా 44 మంది సాగు చేసుకుంటున్నారని తెలిపారు. అప్పటి నుంచి భూములు సాగు చేస్తున్నా గిరిజనుల పేర్లను సాగుదార్లుగా అధికారులు గుర్తించక పోవడం దారుణం అన్నారు.గిరిజనులు భూముల్లో సాగు చేస్తున్నా రికార్డులలో గిరిజనేతరుల పేర్లను నమోదు సరైంది కాదన్నారు. ఎల్ టి ఆర్, 1/70చట్ట ప్రకారం భూములు సాగు చేస్తున్న గిరిజనుల పేర్లను నమోదు చేయాలన్నారు. ఆర్డిఓ రీ సర్వే లో సాగుదార్లపేర్లు నమోదు చేస్తామని చెప్పారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సాయిరాజ్ రెవెన్యూ సిబ్బంది, సిపిఎం నాయకులు మడివి చలపతి, మిడియం పండుదొర, కాకి బాలరాజు, జయలక్ష్మి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు..

## మలేరియా అంతానికి అందరూ సహకరించాలి.

డాక్టర్ అడ్డాల ప్రతాప్ కుమార్




పాలకొల్లు, ఏప్రిల్ 25,మనం ప్రతినిధి లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రతాప్ కుమార్ ఆధ్వర్యంలో "మలేరియా అంతం మనతోనే" అనే నినాదంతో ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రతాప్ కుమార్ మాట్లాడుతూ మలేరియా అంతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని. ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చేసుకోవాలని. కాళీకొబ్బరి బొండాలు. ప్లాస్టిక్ టైర్లు. ప్లాస్టిక్ మగ్గులు. పూల కుండీలు. ఫ్రిజ్లు. ఎయిర్ కూలర్లు లో నీరు నిలవ లేకుండా చేసుకుని. ప్రతి శుక్రవారం డ్రైడే పాటిస్తూ దోమల నివారణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయ్యి దోమల నివారించుకుంటే మలేరియాని అంతం చేయవచ్చు అని తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం నవ్య జీవన్. ఆరోగ్య విస్తరణ అధికారి గుడాల.హరిబాబు. పీహెచ్ఎన్ పి.ఎలిజిబెత్. ఇంచార్జ్ సబ్ యూనిట్ అధికారి వై. బాలచంద్రుడు. సూపర్వైజర్లు జీ ఉదయ్ చందర్. ఎస్.కె అమలేశ్వర్రావు. ల్యాబ్ టెక్నీషియన్లు సిహెచ్ సత్యప్రసాద్. కే వర ప్రసాద్. హెల్త్ అసిస్టెంట్లు. ఏ ఎన్ ఎం లు. ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

మనం
శనివారం 26 - 04 - 2025

## పేదల ఇల్లు కులుస్తుంటే పాలకుల కంటికి కనబటం లేదా

**సిపిఎం విమర్శ**



పాలకొల్లు, ఏప్రిల్ 25,మనం ప్రతినిధి డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు ను భర్తరఫ్ చేసి చర్యలు తీసుకోవాలని సి. పి. ఎం మాజీ ఎమ్మెల్యే దిగుపాటి రాజగోపాల్ కూటమి ప్రభుత్వాని డిమాండ్ చేసారు. శు క్రవారం ఆయన చేసిన వ్యాఖ్యలు పై గాంధీ బొమ్మల సెంటర్ వద్ద ధర్నా చేయడం జరిగింది. పేదలకు ఇల్లు కట్టిస్తామని చెబుతున్న కూటమి ప్రభుత్వం ఉండి నియోజకవర్గం లో 50-60సం. లుగా కాపురం ఉంటున్న పేదల కులుస్తుంటే మాట్లాడక పోవడం దారుణమన్నారు. కూల్చిన వారికి ప్రత్యామ్నాయం చూపకుండా, వారికి తిండి వగైరా అవసరాలు చూడకుండా కక్ష సాధింపుగా వ్యవహరించిన స్థానిక ఎమ్మెల్యే రాక్షస పాలన చేస్తున్నారని విమర్శలు చేసారు. అతనేమీ నిక్కర్చిగా లేదని బ్యాంకు లకు 700కోట్లు డిపాల్టర్ ఉండి పేదలపై ప్రతాపం చూపుతున్నాడని విమర్శలు చేసారు. ప్రశ్నించే వారిని బెదిరించడం తన అహంకారనికి నిదర్శనమని అన్నారు. ప్రశ్నిస్తే చంపేస్తారా అని రాజగోపాల్ ప్రశ్నించారు. రాష్ట్రాన్ని జూదమయం,అహంకారంతో మాట్లాడే ఇటువంటి వారు భాద్యత గల పదవులలో కొనసాగించడం మంచిది కాదన్నారు. వెంటనే చర్యలు తీసుకొని ప్రజాస్వామ్యం కాపాడాలని రాజగోపాల్ కోరారు.పదవి నుండి తొలగించాలని నినాదలు చేసారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జవ్వాది శ్రీనివాసరావు, చల్లా సోమేశ్వరరావు, వై. అజయ్ కుమార్, తలబత్తుల గంగరాజు, యాకల్ రాము, ఎస్. పురుషోత్తం, గుబ్బల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత విద్య ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



ఆలమూరు ఏప్రిల్ 25 మనం న్యూస్. విద్యాహక్కు చట్టం మేరకు 2025-26 విద్యా సంవత్సరానికి ప్రైవేటు పాఠశాలల్లో నిరుపేద విద్యార్థులు ఒకటో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి 1 బి అప్పాజీ, మండల విద్యాశాఖ అధికారి 2 పీవీ సుబ్బరాజు కలిసి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం సీట్లను పేద విద్యార్థులకు కేటాయించారని, వచ్చే విద్యా సంవత్సరానికి ఉచిత విద్యను అందించే మండలంలోని అన్ని ప్రయివేట్ పాఠశాలలు ఇప్పటికే తమ వివరాలను విద్యాశాఖ వెబ్సైట్ లో నమోదు చేసుకున్నారన్నారు. విద్యార్థులు ఈ నెల 28 నుంచి వచ్చే నెల 15లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల డేటా ఆధారంగా వచ్చే నెల 16 నుంచి 20వ తేదీ వరకు విద్యార్థుల ప్రవేశాలకు అర్హతల ఆధారంగా లాటరీ ద్వారా మొదటి విడత సీట్లు కేటాయిస్తామన్నారు. వివరాలను వచ్చేనెల 21 నుంచి 24వ తేదీ మధ్య ప్రకటిస్తామని పేర్కొన్నారు.

## పిల్లలకు సహాయక ఉపకరణాలు పంపిణీ ఎంఈఓ నరేష్ కుమార్



ముదినేపల్లి , ఏప్రిల్ 25 మనం న్యూస్ : ప్రత్యేక అవసరాల పిల్లలకు ఇచ్చే ఉపకరణాలు సక్రమంగా వారికి ఉపయోగపడేలా తల్లిదండ్రులు చూడాలని ఎంఈఓ కే నరేష్ కుమార్ అన్నారు ముదినేపల్లి భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాల కేంద్రంలో పిల్లలకు సహాయక ఉపకరణాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ , హెచ్ఎం వై విజయకుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను జాగ్రత్తగా చూడాలని వారికి అందించిన ఉపకరణాలు ఉపయోగిస్తూ వారి భవిష్యత్తుకు ఎంతో ఆత్మ స్థైర్యాన్ని నింపాలన్నారు.మండలంలో ప్రత్యేక అవసరాలు పిల్లలకు ఏలూరు జిల్లా సమగ్ర ఆధ్వర్యంలో వీల్ చైర్స్ 5 , సిపి చైర్స్ 1 , ట్రై సైకిల్ 1 , హియరింగ్ ఎయిడ్స్ 8 పిల్లలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ కే సునీత , ఐఈఆర్పి బి నీలిమ , సిజివిజి భవాని , పిల్లలు , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మట్టిలో మాణిక్యం సుంకర నీరజ పెరికీడు గ్రామస్తులు అభినందనలు





హనుమాన్ జంక్షన్ :ఏప్రిల్ 25. మనం న్యూస్ ఈ నెల 23న వచ్చిన 10 వ తరగతి పరీక్ష ఫలితాల్లో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలోని బాలికలు విజయదుందుభి మ్రోగించారు. కానుమోలు జిల్లా పరిషత్ హైస్కూల్ లో సైతం బాలికలే ముందంజలో ఉన్నారు. బాపులపాడు మండలం పెరికీడు వంతెన గ్రామానికి చెందిన సుంకర సూర్యనారాయణ కుమార్తె నీరజ 558 మార్కులు సాధించి తనకంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకొంది. హైస్కూల్లో నీరజ ప్రతిభకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానం చేసి పుష్పగుచ్చాలు అందించి అభినందించారు. పెరికీడు వంతెన గ్రామస్తులు సైతం నీరజను,ఆమె తల్లిదండ్రులను అభినందించారు.మట్టిలో మాణిక్యం నీరజ అని అభినందించారు.


## నీటి సంఘంల పని తీరుపై హర్షం వ్యక్తం చేసిన కామినేని



కైకలూరు ఏప్రిల్ 25 మనం ప్రతినిధి నీటి సంఘాల డిసిల పనితీరుపై హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ఆయన మాట్లాడుతూ ఇటీవల వదిలిన పంట కాలువ నీరును డీసీలు వాళ్ల వాళ్ళ పరిధిలో వున్న గ్రామాల మంచినీటి చెరువులను నింపటం లో అహర్నిశలు శ్రమిస్తూ ప్రతి శివారు గ్రామాల మంచినీటి చెరువులకు నీరు అందించటానికి తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారన్నారు. ఇటీవల వచ్చిన గాలివాన వల్ల అనేక చోట్ల చెట్లు పడి కాలువలు, డ్రైన్లు అస్తవ్యాస్తంగా మారాయి. డీసీలు మరియు నీటి సంఘం నాయకులు యుద్ధ ప్రాతిపధికన పడిన చెట్లను మరియు గుర్రపుడెక్క చెత్తను తొలగించి అన్ని గ్రామాల మంచినీటి చెరువులకు నీరు అందిస్తున్నారు. ప్రస్తుతం కైకలూరు నుంచి ఆటపాక వరకు పంట కాలువ మరియు కలిదిండి లో ముస్లిం పేట వద్ద పంట కాలువలో పనులు చేయిస్తున్నారు. ఇరిగేషన్ ఈ ఈ ఆంజనేయ ప్రసాద్ ఆధ్వర్యంలో ఇరిగేషన్ అధికారులు, మరియు నీటి సంఘం నాయకులు కలిసి కైకలూరు, పల్లెవాడ, మండవల్లి, సానారుద్రవరం గ్రామాల మంచినీటి చెరువులను నింపుతున్న పనులను, మరియు నీటి ప్రవాహాన్ని ప్రశీలించారు. కొన్ని గ్రామాలలో నీటి చౌర్యాని అరికట్టడానికి వేసిన టీమ్స్ పగలు, మరియు రాత్రి బాగా గస్తీ తిరుగుతున్నారు. వారిని అభినందిస్తూ, ఇదే విధంగా నీరు వంతు పూర్తయ్యే వరకు పనిచేయాలని కామినేని కోరారు.ఈ కార్యక్రమం లో ఇరిగేషన్ అధికారులు శిరీష, కిషోర్, రామక్రిష్ణ, మరియు వివిధ పంచాయతీల సిబ్బంది పాల్గొన్నారు.

## 13 వార్డులో 100 కేవి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం

**లో వోల్టేజీ సమస్య తీర్చిన మంత్రి రామానాయుడు**



పాలకొల్లు, ఏప్రిల్ 25,మనం ప్రతినిధి పాలకొల్లు పట్టణ 13వార్డు అల్లు వెంకట సత్యనారాయణ స్కూల్ వద్ద లో మంత్రి రామానాయుడు మంజూరు చేసిన 100 కెవి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను కూటమి నాయకులు కలిసి ప్రారంభించారు. దీర్ఘకాలికంగా ఈ ప్రాంత ఇళ్ల వాసులు విద్యుత్ బాధలు అనుభవిస్తున్నారు. ప్రధానంగా లో వోల్టేజ్ సమస్య వేధిస్తుంది. తమ సమస్యను తీర్చమని గత ప్రభుత్వంలో నాయకులు చుట్టూ తిరిగిన పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తమ సమస్యను మంత్రి రామానాయుడు దృష్టికి కాలనీ వాసులు తీసుకువెళ్లారు. ఆయన స్పందించి విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేశారు. దీంతో ఈ కాలనీవాసులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ మంత్రి రామానాయుడు కు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. విద్యుత్ పాలకొల్లు ఏడీఈ రామకృష్ణ, ఏ ఈ సబ్జీ, మాజీ కౌన్సిలర్ బిరుదుకోట శేఖర్, కూటమి నాయకులు గండేటి వెంకటేశ్వరరావు, కర్నెన గౌరు నాయుడు, మద్దాల అయ్యప్ప, గొట్టుపల్లి యేసు రాజు, నెలిమేర పాపారావు, మునిశేఖర్ రెడ్డి, తుల రామలింగేశ్వరరావు, శిడగం సురేంద్ర, బిట్ట లక్ష్మీనారాయణ, జక్కంపూడి కుమార్, ధనాన్ని సూరి ప్రకాష్, పొట్నూరు శ్రీనివాస్, గుణం అనంతలక్ష్మి, అంబికా సత్యవతి, సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త నినాదంతో పారిశ్రామిక ప్రగతి సాధిద్దాం












**ప్రతి కుటుంబంలో ఒక మహిళను పారిశ్రామికవేత్తను చేయాలన్నదే లక్ష్యం**

**స్వయం సహాయక సంఘాల మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి**

**ఇప్పటికే విజయ పథంలో పయనిస్తున్న వారిని ఆదర్శంగా తీసుకోవాలి**

**ప్రతి పారిశ్రామికవేత్తా పది మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలి**

**స్వర్ణాంధ్ర ఏ 2047, పీ-4 అమల్లో జిల్లాను అగ్రగామిగా, ఆదర్శవంతంగా నిలుపుదాం**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

విజయవాడ ఏప్రిల్ 25 మనం ప్రతినిధి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామిక రంగాన్ని ప్రగతి పథంలో పయనింపజేసేందుకు, పెద్దఎత్తున పెట్టుబడులను, వ్యవస్థాపకతను, ఉపాధిని, ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు గౌరవ ముఖ్యమంత్రి దార్శనికతతో ప్రభుత్వ ప్రతిష్టాత్మక ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త నినాదాన్ని గొప్ప ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషిచేస్తున్నామని, ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త నినాదంతో పారిశ్రామిక ప్రగతి సాధిద్దామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు.శుక్రవారం విజయవాడ రైతు శిక్షణ కేంద్రంలో ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్తపై ఏర్పాటుచేసిన కార్యశాలను కలెక్టర్ లక్ష్మీశ ప్రారంభించారు. మహిళల సారథ్యంలో ఇప్పటికే విజయవంతంగా నడుస్తున్న వివిధ సంస్థలు ఏర్పాటుచేసిన ఉత్పత్తుల స్టాళ్లను పరిశీలించారు. కార్యక్రమంలో భాగంగా ఓ చిన్న ఆలోచనను గొప్ప ప్రాజెక్టుగా మలిచి విజయవంతమైన వ్యాపారంగా తీర్చిదిద్దడంలో మహిళా పారిశ్రామికవేత్తల అసోసియేషన్ (ఏఎల్ఈఏపీ) పోషిస్తున్న కీలకపాత్రను అసోసియేషన్ ప్రతినిధులు వివరించారు. ఇప్పటికే పరిశ్రమలను విజయవంతంగా నిర్వహిస్తున్న ఎనిమిది మంది పారిశ్రామికవేత్తలు తమ కార్యకలాపాలను వివరిస్తూ భవిష్యత్తులో పారిశ్రామికవేత్తలుగా ఎదగాలనుకునే మహిళలను చేయిపట్టి నడిపించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. పునర్భవ శక్తివేల్ (పునర్భవ సస్టైనబుల్ ప్రొడక్ట్స్), సీహెచ్ జితేంద్రియ (ఆకృతి బయోగ్రీన్), కీర్తన (9 నట్జ్), మాధురి (శ్రీ శ్యామలాంబ ఫుడ్ ప్రొడక్ట్స్), శ్రీకాంత్ (శ్రీకాంత్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్), నవీన్ (ట్విల్స్), డి.విజయదుర్గ (శ్రీ సహస్ర ఇండస్ట్రీస్), పార్వతి (మన అర్బన్ బౌల్).. స్వయం సహాయక సంఘాల మహిళలకు విలువైన సూచనలు ఇచ్చారు. చేతిలో చిల్లిగవ్వ లేకున్నా పారిశ్రామికవేత్తగా ఎదిగి తనతో పాటు మరో పదిమందికి ఉపాధి కల్పించాలనే దృఢ సంకల్పం, ఆలోచనకు ఆశయం తోడైతే విజయవంతంగా ముందుకెళ్లొచ్చని పారిశ్రామికవేత్తలు స్పష్టం చేశారు.

### పేదరికం లేని రాష్ట్రం లక్ష్యంగా..

కార్యశాల ఉద్దేశాన్ని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మీడియాకు వివరించారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో సుస్థిర అభివృద్ధికి, పేదరికం లేని రాష్ట్ర ఆవిష్కరణకు ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించిందని.. ఈ లక్ష్యాలను చేరుకునే క్రమంలో గౌరవ ముఖ్యమంత్రి వన్ ఫ్యామిలీ-వన్ ఎంట్రప్రెన్యూర్ నినాదంతో ముందుకెళ్తున్నారన్నారు. జిల్లాస్థాయిలో ఈ లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రత్యేక కార్యాచరణతో వెళ్తున్నామని, ఇందులోభాగంగా గ్రామీణ, పట్టణ స్వయం సహాయక సంఘాల మహిళలను ఇప్పటికే విజయవంతంగా పారిశ్రామిక యూనిట్లను నిర్వహిస్తున్న మహిళా పారిశ్రామికవేత్తలను ఒకేవేదికపైకి తీసుకొచ్చేందుకు వర్క్‌షాప్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే ఎంట్రప్రెన్యూర్‌గా రాణిస్తున్న వారికి, భవిష్యత్తులో పారిశ్రామికవేత్తలుగా ఎదగాలనే ఆసక్తి ఉన్నవారికి ఈ వర్క్‌షాప్ మంచి వేదికగా నిలిచిందన్నారు. ఒక మంచి ఆలోచనను వ్యాపార నమూనాగా తీర్చిదిద్దడం, ప్రభుత్వ పరంగా అందుబాటులో ఉన్న పథకాలు, బ్యాంక్ లింకేజీ రుణాలను సద్వినియోగం చేసుకోవడం, సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం, ఆన్‌లైన్ మార్కెటింగ్ వంటి అవకాశాలు, శిక్షణ కార్యక్రమాలను అందిపుచ్చుకోవడం వంటివాటిని ఈ కార్యశాలలో జిల్లా స్వయం సహాయక సంఘాల మహిళలకు వివరించడం జరిగిందన్నారు. ఈ ఏడాది స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ. 855 కోట్ల మేర జీవనోపాధి రుణాలు మంజూరు జరుగుతున్నందున వాటిని సద్వినియోగం చేసుకునేలా మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా జిల్లా అధికార యంత్రాంగం.. పారిశ్రామిక సంఘాల భాగస్వామ్యంతో చేయూతనందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని దాదాపు 4.50 లక్షల స్వయం సహాయక సంఘాల మహిళలకూ అవగాహనకల్పించడం జరుగుతుందని.. ప్రతి మహిళా పారిశ్రామికవేత్తగా ఎదగాలనేదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అవసరమైన శిక్షణ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు నిర్వహించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

### 2047 నాటికి రూ. 55 లక్షల తలసరి ఆదాయం లక్ష్యం


2024-25లో ఎన్‌టీఆర్ జిల్లా తలసరి ఆదాయం రూ. 2.52 లక్షలుగా ఉందని.. 2047 నాటికి రూ. 55 లక్షల తలసరి ఆదాయాన్ని లక్ష్యంగా నిర్దేశించుకోవడం జరిగిందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. ఈ లక్ష్యాలను చేరుకోవాలంటే ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త సాకారానికి కృషిచేయాల్సిన అవసరముందన్నారు. వయసు, విద్యార్హతలతో సంబంధం లేకుండా ఆలోచన, ఆశయంతో పాటు కష్టపడే మనస్తత్వం ఉన్న వారందరికీ ప్రభుత్వం పరంగా ఆర్థిక సహాయం, అధునాతన శిక్షణ, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. రూ. 2 లక్షల పెట్టుబడితో కోట్లాది రూపాయల టర్నోవర్‌తో ముందుకెళ్తున్న మహిళా పారిశ్రామికవేత్తలను ఆదర్శకంగా తీసుకోవాలని సూచించారు. ఎన్‌టీఆర్ జిల్లా స్థూల జిల్లా దేశీయోత్పత్తి (జీడీడీపీ)లో సేవా రంగం వాటా 2024-25లో దాదాపు 68 శాతంగా ఉందని.. ఈ నేపథ్యంలో సేవారంగంలో పారిశ్రామిక అవకాశాలను అందిపుచ్చుకునేందుకు కృషిచేయడం జరుగుతోందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, యూసీడీ పీవో పి.వెంకట నారాయణ, జిల్లా గ్రామీణ సమాఖ్య అధ్యక్షులు కల్పన, అర్బన్ సమాఖ్య అధ్యక్షులు మీనాక్షి, అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా రాష్ట్ర సారథి కనకదుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా వికాస కేంద్రం(ఇండోర్ స్టేడియం) ను పరిశీలించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్.



జగ్గంపేట ఏప్రిల్ 25: మనంన్యూస్. కాకినాడ జిల్లా జగ్గంపేట క్రీడలు ద్వారా మానసిక ఉల్లాసం, శరీర ద్రు డత్వం తో పాటు భవిష్యత్తులో స్పోర్ట్స్ కోటలో ఉద్యోగాలు కూడా సాధించవచ్చని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ రెండు కోట్ల రూపాయలతో గత తెలుగుదేశం ప్రభుత్వంలో నిర్మాణం చేపట్టి 80% పనులు పూర్తి చేస్తే గత వైసిపి ప్రభుత్వం చేతకానితనంతో నిర్లక్ష్యంగా వదిలేసిందని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం గోకవరం రోడ్ లోని క్రీడా వికాస కేంద్రంను ఆయన పరిశించారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులను స్పోర్ట్స్ డిపార్ట్మెంట్, జిల్లా క్రీడా వికాస కేంద్రం వారిని కూడా ఈ స్టేడియం యొక్క స్థితిగతులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నవీన్ కు సాప్ డిపార్ట్మెంట్ వారు వివరాలు తెలియజేస్తూ 40 లక్షల రూపాయలతో పై రూప్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్, ఫ్లోరింగు, పెయింటింగు, టైల్స్, కిటికీలు, డోర్లు, బోరు, సెప్టిక్ ట్యాంకు నిర్మాణం చేశామని ఇంకో 60 లక్షలు ఉంటే కాంపౌండ్ వాల్, గేట్, వుడ్ వర్క్ పూర్తి చేసి ప్రారంభోత్సవం చే సుకోవచ్చని అన్నారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ జగ్గంపేట ప్రాంత క్రీడాకారులందరికి ఇండోర్ స్టేడియం ఉపయోగపడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు,ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నిర్మాణం మొదలు పెట్టడం జరిగిందని 80 శాతం పనులు పూర్తయ్యాక ప్రభుత్వం మారడం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉండడంతో మళ్లీ కూటమి ప్రభుత్వం రావడం మిగిలి ఉన్న పనులన్నీ పూర్తి చేసి క్రీడాకారులకు అందుబాటులోకి తేవడానికి ప్రయత్నాలు మొదలు పెట్టామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, అడబాల వెంకటేశ్వరరావు, కోర్పు సాయి తేజ, మండపాక అప్పన్న దొర, తిరుమలాయపాలెం సర్పంచ్ పురంశెట్టి శివాజీ, యల్లమిల్లి మాజీ సర్పంచ్ బూర ప్రసాద్, మారిశెట్టి రాధా, నలమాటిఆనంద్, రాయి సాయి, కోడూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పత్రిక కార్యాలయం పై దాడిని ఖండిస్తు వినతి పత్రం అందజేత



పాలకొల్లు, ఏప్రిల్ 25,మనం ప్రతినిధి :ఏలూరు సాక్షి కార్యాలయం పై ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ రావు అనుచరులు జరిపిన దాడిని ఖండిస్తూ పాలకొల్లు తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసినారు.పాలకొల్లు ప్రెస్ క్లబ్ నాయకులు. పాల్గొన్నవారి లో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు విన్నకోట వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి ఎం ఎన్ వి సాంబశివరావు ఏపీయూడబ్ల్యూజే జిల్లా కోశాధికారి ముత్యాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు పి టి వెంకటేశ్వరరావు, మద్ద విజయ లాజరస్, బుడ్డిగ గోపి, మండేల అప్పలరాజు, కాపీసెట్టి గోపాలరావు, బండి శ్రీనుబాబు, తాళ్ల రాఘవ, కర్ర నాయుడు , రాజగోపాల్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం - సరస్వతీ నది పుష్కరాలకు ఏ పి ఎస్ ఆర్టీసీ ప్రత్యేక బస్సులు



అమలాపురం ఏప్రిల్ 25 మనం ప్రతినిధి వచ్చే మే నెల 15 వ తేదీ నుండి 26. వ తేదీ వరకు జరగనున్న కాళేశ్వర సరస్వతీ నదీ పుష్కరాలకు వెళ్ళేందుకు భక్తుల సౌకర్యార్థం ఏ పి ఎస్ ఆర్టీసీ కోనసీమ జిల్లా లోని అమలాపురం,రాజోలు,రావులపాలెం,మరియు రామచంద్రపురం డిపోల నుండి మే నెల 15 నుండి ప్రత్యేక బస్సు సర్వీసులు నడుపుతున్నట్లు డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజారవాణాధికారి ఎస్ .టీ .పి రాఘవ కుమార్ తెలియజేసారు.ఈ యాత్ర ప్యాకేజి నందు వరంగల్,వేములవాడ,కొండగట్టు, ధర్మపురి,కాళేశ్వరం,రామప్ప దేవాలయాలతో పాటు ముఖ్యంగా సరస్వతి నది నందు పుష్కర స్నానం చేసేటట్లు ఏర్పాటు చేసారని, అమలాపురం డిపో నుండి ఇంద్ర ఏసీ సర్వీసు కూడ ఏర్పాటు చేసినట్లు తెలిపినారు. ఈ బస్సులకు ఆన్ లైన్ రిజర్వేషన్ సౌకర్యం కల్పించినట్లు తెలియజేసినారు. రిజర్వేషన్ టికట్ కొరకు 9959225576,9959225550,మరియు అసిస్టెంట్ మేనేజర్ 7013868687 ఫోన్ నంబర్లను సంప్రదించాలని తెలియజేసినారు. సూపర్ లగ్జరీ బస్సు టికెట్ ఛార్జి ఒక్కరికీ రూ.2200/- మరియు ఇంద్ర ఏ. సి. బస్సు టికెట్ ఛార్జి రూ.2700/- అని, బస్సు సామర్ధ్యానికి సరిపడా ప్రయాణికులు వస్తే వారి గ్రామం నుండి నేరుగా బస్సును బ్యాచ్ లా పంపిస్తామని అమలాపురం డిపో మేనేజర్ సి హెచ్ ఎస్ ఎన్ మూర్తి తెలియజేసారు.కాబట్టి ప్రయాణికులు అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసినదిగా కోరారు.

# రఘురామ నాలుక అదుపులో పెట్టుకో





ఉండి ఏప్రిల్ 25 (మనం న్యూస్ ) డిప్యూటీ స్పీకర్, ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావుపై చేసిన వ్యాఖ్యలు అసభ్యకరముగా ,అప్రజాస్వామికంగా ఉన్నాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.బలరాం విమర్శించారు. శుక్రవారం భీమవరం సుందరయ్య భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జె.ఎన్.వి.గోపాలన్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బి.వాసుదేవరావుల తో కలిపి ఆయన మాట్లాడారు. ఉన్నత మైన గౌరవస్థానంలో ఉండి హూందాతనంను ప్రదర్శించవలసిన రఘురాం కృష్ణంరాజు నోటికొచ్చినట్లు మాట్లాడటం సబబుకాదన్నారు. అసభ్య పదజాలాన్ని ఉపయోగించే వ్యక్తి కాబట్టే డిప్యూటీ స్పీకర్ పదవికి అనర్హుడని అందుకనే ముందుగానే శ్రీనివాసరావు తెలియజేశారన్నారు. రఘురామకృష్ణ రాజు దూషణలతో బతికిపోయావంటూ చేసిన తాటాకు చప్పుళ్ళకు కమ్యూనిస్టులు ఎవరు బెదిరిపోరన్నారు. రఘురాం కృష్ణంరాజు మాట తీరు, పదజాలం, భాషను అతని సొంత పార్టీలో ఉన్నవారు, మిత్ర పక్ష పార్టీలో ఉన్న ఎవరూ కూడా హర్షించరన్నారు. వెధవ సొల్లు, బొచ్చు, బేవర్స్, పనికిమాలిన, పిచ్చి కుక్క వంటి అమానవీయ పదాలు వాడి జిల్లాలో కొత్త పద్ధతికి,, అశ్లీలమైన బూతు పదాలుకు శ్రీకారం చుట్టినట్లు వ్యవహరిస్తున్నారన్నారు.ఆ వ్యాఖ్యలు ప్రజా సమస్యలపై పనిచేసే రాజకీయ నాయకుడిపై మాట్లాడాల్సిన మాటలు కాదన్నారు. విజ్ఞతతో ఆలోచించే ప్రజలందరూ, రాజకీయ నాయకులు ఖండించాలన్నారు. సిపిఎం పార్టీ తరఫున ఆయన చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అన్ని జన్మల్లోకెల్లా మానవ జన్మ ఉత్తమమైనదని మాట్లాడగల అదృష్టం మనిషికి మాత్రమే ఉందని దానిని సద్వినియోగం చేసుకోవాలని రఘురామకృష్ణ రాజుకు ఆయన హితవు పలికారు.నాలుక ఉంది కదా అని ఏదిబడితే అది మాట్లాడితే ఊరుకోమన్నారు. జిల్లాలో ఉన్న ప్రముఖుల్లో ఒకరైన కనుమూరి బాపిరాజు లాంటి వాళ్ళు ఎమ్మెల్యే మాటతీరును సమర్థిస్తారని అనుకోవడం లేదన్నారు. సిపిఎం మంచి పార్టీ, నేను గౌరవిస్తాను అంటూ ఒకవైపు చెపుతూనే పేదలకు వ్యతిరేకంగా అతని వ్యవహారంపై ఖండిస్తుంటే నోరు పారేసుకోవడం దారుణం అన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, కమ్యూనిస్టులు అంటే విలువలు కలిగిన వారని మీ కుటుంబంలో ఎవరిని అడిగినా చెప్తారని చెప్పారు. మా నాయకుడు మీలాగా ఊసరవెల్లిలా పార్టీలు మారి, పదవికోసం పార్టీల గడపలు దగ్గర దేకలేదు, ఆర్థిక నేరగాడు కాదని, ప్రజా ధనాన్ని లూటీ చేసిన మనిషి కాదన్నారు. రఘురామ జీవితం ఎలాంటిదో ఆయనే ఎలక్షన్ అఫిడవిట్లో చెప్పుకున్నానని అన్నీ అంగీకరించాడని అన్నారు. అలాంటి వ్యక్తి మమ్మల్ని, మా నాయకుల్ని అన్న మాటలకు మేమేమీ కృంగిపోయేవాళ్ళం కాదు అది ఆయన విజ్ఞతకే వదిలేస్తామన్నారు. అతని బెదిరింపులకు లొంగిపోయి, భయపడే వాళ్ళం అసలే కాదన్నారు. గత ఎన్నికల్లో ప్రజలు ఎంపీ గా గెలిపిస్తే నియోజకవర్గ ప్రజలకు ఏం చేశాడో చెప్పగలరా? అధికారాన్ని, ప్రజా ధనాన్ని అలవెన్సులు తీసుకొని ఢిల్లీలో ఎందుకు కూర్చున్నారన్నారు. కరోనాలో, వరదల్లో అడ్రస్ లేకుండా పోయారన్నారు.సాక్షికి మానాయకుడు శ్రీనివాసరావు అమ్ముడు అయిపోయాడు అని అసత్య, తుంటరి మాటలు అనే ఎమ్మెల్యేనే భూస్వాములకు అమ్ముడైపోతున్నాడని అందుకే వారి చేతుల్లో ఉన్న భూములు కనబడడం లేదన్నారు. మాట్లాడితే కాలుష్యం అంటున్న ఎమ్మెల్యేకు ఈ జిల్లాలో కాలుష్యాన్ని వెలికితీసి పోరాడిన ఘనత సిపిఎందే అని తెలుసుకోవాలన్నారు. కాలుష్యానికి గల కారణాలు ఏంటో మీకు తెలియకపోతే మేము చెపుతాం రండి అన్నారు. నాటి ప్రభుత్వం జిల్లాలో 19 పరిశ్రమలు వలనే తీవ్రంగా కాలుష్యం వస్తుందని సర్వే ద్వారానే ప్రభుత్వ చెప్పిందన్నారు. జిల్లా లో అధికార కూటమి నాయకుల ఆక్రమణలను వెలికితీసే అధికారులను బెదిరించి ట్రాన్స్ఫర్ చేస్తున్నారని ఆ విషయాలు మా దృష్టికి వచ్చాయన్నారు. అభివృద్ధి కోసం మాట్లాడే రఘురామకృష్ణం రాజు రోజూ ప్రయాణించే భీమవరంలో యనమదుర్రు డ్రైన్ లో, వెంకయ్య వయ్యేరులో, బోండాడ డ్రైన్, గొంతేరు కాలువల్లో ఉన్న కాలుష్యాలు మీకు కనబడదా అని ప్రశ్నించారు. పేదలు నుంచి కాలుష్యం వస్తుందని చెపుతున్నారు వారికి డ్రైనేజీ నిర్మించి ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే కదా అని అన్నారు. పిచ్చుకపై బ్రహ్మాస్త్రం వేసినట్లు పేదలపై యుద్ధం చేస్తారా, పేదలంటే అంత అలుసా అని అన్నారు. ఉండి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తే మేము కూడ అభినందిస్తామన్నారు. పేదల ఇళ్లను తొలగించేది నేను అని ఒప్పుకున్నందుకు ఆయనను అభినందిస్తున్నామన్నారు. అభివృద్ధి కోసం మాట్లాడే ఎమ్మెల్యేకి వందల సంవత్సరాల క్రితం నిర్మించి శిథిలావస్థకు చేరిన గరగపర్రు, జక్కరం వంతెనలు కనబడవేమో అని ఎద్దేవా చేశారు. ఆక్వా రైతులు ధరలు లేక సర్వనాశనం అయిపోయారు, కరెంటు రాయితీ హామీను అమలు చెయ్యండి. రైతుల ధాన్యం అయినకాడికే అమ్ముకోవాల్సి వస్తుందని, ఉపాధి కూలీల వేతనాలు బకాయిలు నెలలు తరబడి ఇవ్వాలని, దళితులకు కనీసం శాసన వాటికలు కూడా లేవనేది గుర్తించండి అన్నారు. ఇవన్నీ చేస్తే నిజంగానే రాముడు అంటారని లేదంటే మీరు వేసిన వేషం ప్రకారం దుర్యోధనుడే అవుతారన్నారు. ఇళ్ళ తొలగింపులో కోర్టుల ఆదేశాలను ధిక్కరించి, పక్కదారి పట్టిస్తున్నారన్నారు. రఘురామరాజు మీ నియోజకవర్గంలోనే వేలాది ఎకరాలు అసైన్డ్ భూములు, ప్రభుత్వ భూములు బడా బాబుల చేతుల్లో ఉన్నాయని దమ్ముంటే స్వాధీనం చేసుకొని పేదలకు పంచగలరా అని ప్రశ్నించారు. గుడిసెలు పీకేసి అభివృద్ధి అంటే ఎవరూ హర్షించరన్నారు. ప్రభుత్వ పోరంబోకు భూముల్లో ఇళ్ళు వేసుకుంటే వారికి పట్టాలు ఇవ్వాలని కోర్టులు, ప్రభుత్వాలు, జీవోలు చెపుతున్నాయనే విషయాలు తెలుసుకోవాలన్నారు. ఉండిలో ఫ్లై ఓవర్ బ్రిడ్జి కట్టడానికి ఇళ్ళు తీసేయాలంటే అక్కడ మేము కూడా అభివృద్ధి కోసం సహకరించాము. జిల్లాలో పోలీసులు, అధికారులు తప్పు చేస్తున్నారని, ఎవరో వ్యక్తి చెపితే నిబంధనలకు వ్యతిరేకంగా చేసేస్తే ఆ తర్వాత జరిగే పర్యవసానం వలన మీరే ఇబ్బందులు పడతారని హెచ్చరించారు. కులాలు వారిగా ప్రజలను విభజించడం, అంబేద్కర్ ఫ్లెక్సిని చింపడం వంటి చర్యలకు పాల్పడి పేదల తరపున మాట్లాడుతున్నాను అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఆనాడు రఘురామ కృష్ణంరాజును అక్రమంగా అరెస్ట్ చేసి దాడి చేస్తే దానిని ఖండించింది సీపీఎం పార్టీనే అన్నారు. ప్రజల శక్తివంతులు, వారి సమస్యలపై న్యాయం కోసం వారు పోరాడుతారని, ప్రజల అభివృద్ధికి బాధ్యత గల పార్టీగా మేము వారికి అండగా నిలబడతామని అన్నారు. మీరు బెదిరించినా, చంపుతామన్నా, అక్రమ కేసులు పెట్టినా వెనక్కి తగ్గేవాళ్ళం కాదని బెదిరింపులు మానుకోవాలని బలరాం హెచ్చరించారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి జె.ఎన్.వి గోపాలన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఉన్నామన్న, ప్రజాసేవకులమన్న విషయాన్ని మర్చిపోయి అధికారంలోకి వచ్చిన తర్వాత మూర్తిభవించిన అహంకారంతో భూస్వామ్య భావజాలంను డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. రామకృష్ణంరాజు తన రాజకీయ ప్రత్యర్థులను విమర్శించడానికి బురద చల్లడానికి ప్రచారం చేసుకోవడానికి రచ్చబండ పేరుతో ఆరోపణలు చేసేవారని నేడు ఆ రచ్చబండను రొచ్చు బండగా మార్చివేశారని తనను గెలిపించిన ప్రజలను పేదలను కమ్యూనిస్టులను కూడా ఆయన విమర్శించే సాయికి దిగజారి పోయారని ఆరోపించారు. తన బాధనంత ప్రపంచ బాధగా గగ్గోలు పెట్టడం రఘురామకృష్ణ రాజు కు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. ఆయన చేసిన వివాదాస్పద వ్యాఖ్యలతో గత ప్రభుత్వం కేసులు పెడితే తనను కస్టోడియల్ టార్చ్ చేశారని ఎప్పుడు సొల్లు కబుర్లు చెప్పే వారన్నారు. అటువంటి రఘురామకృష్ణ రాజు ఎప్పుడూ ప్రజల బాధలను తమ బాధలుగా భావించే కమ్యూనిస్టులను తమ కార్యదర్శి శ్రీనివాసరావును దూషించడం, సొల్లు అనడం విచిత్రమన్నారు. రఘురాం కృష్ణంరాజు ఎప్పుడు సోషల్ మీడియా ద్వారా కాలుష్యమును వర్గ వైషమ్యాలను వెదజల్లుతూనే ఉంటారన్నారు. నియోజకవర్గంలో తన మాటే వేదమని రీతిలో ఆయన విధ్వంసం సృష్టిస్తున్నారన్నారు.సుమారు 800 పేదల ఇళ్లను, 200 చిన్న చితకా షాపులను మొత్తం మీద వెయ్యి కట్టడాలను ఆయన కూల్చి వేయించారన్నారు సుమారు 40 కోట్ల రూపాయల ఆస్తిని ఆయన ధ్వంసం చేయించారన్నారు. ఈ దుర్భర , నిస్సహాయ పరిస్థితుల్లో ప్రజలకు, నిర్వాసితులకు సానుభూతి తెలియజేయడానికి సహాయం చేయడానికి ఉండి నియోజకవర్గంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు పర్యటించి దుర్మార్గపు చర్యలకు ఒడిగట్టిన మిమ్మలను విమర్శిస్తే, ప్రశ్నిస్తే వ్యక్తిగతంగా దూషణలు చేస్తారా అని ఆయన ప్రశ్నించారు.. మీరు ఎవరినైనా దూషించవచ్చు కానీ ఆరోపణలు చేయవచ్చు కానీ మిమ్మల్ని ఎవరు ప్రశ్నించకూడదా, మీ అక్రమాలను అన్యాయాలను వ్యతిరేకించకూడదా అంటూ రఘురామకృష్ణంరాజును ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ఎప్పుడు ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేయాలి తప్ప పట్టు వదలని విక్రమార్కుని లాగా అరాచకంగా ప్రజల ఇళ్ళను కూల్చడం ఆనాగరికం కాదా అని ప్రశ్నించారు భారత రాజ్యాంగం ప్రజలకు జీవించే హక్కును కల్పిస్తే రఘురామకృష్ణం రాజు ఉల్లంఘిస్తున్నారని పేదలను రోడ్డుపాలు చేస్తున్నారని విమర్శించారు. కుప్పం, మంగళగిరి, పిఠాపురం ,నియోజకవర్గాల స్థాయిలో మీరు ఉండిని అభివృద్ధి చేస్తారా ఇంతకంటే హాస్యాస్పదం మరొకటి ఉండదు అన్నారు.. అభివృద్ధి అంటే ఇళ్ళను కూల్చివేయడామా, ఆయా నియోజకవర్గాల్లో ఎక్కడైనా పేదల ఇళ్లను అన్యాయంగా కూల్చి వేస్తున్నారా లేదే అని ఆయన హితవు పలికారు.. నియోజకవర్గంలో 10 శాతం ఉన్న ధనవంతుల కోసం రఘురామకృష్ణ రాజు పనిచేస్తున్నారని 90 శాతం ఉన్న ప్రజలను విస్మరిస్తున్నారన్నారు. పోలీసులకు స్టేషన్లకు రంగులు వేస్తే కార్లు సమకూర్స్తే అభివృద్ధి జరుగుతుందా అని ఆయన ప్రశ్నించారు. రెవెన్యూ ,పోలీస్ వంటి సూపర్ డిపార్ట్మెంట్లకు ఎవరు అడిగిన ఆర్థిక సహకారం అందిస్తారని అది అందరికీ తెలిసిన విషయమే అన్నారు. పేదలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో నాణ్యంగా గృహాలను నిర్మించితే అది అభివృద్ధని ,వారి ఆదాయాన్ని పెంచితే అది అభివృద్ధి అవుతుందన్నారు అంతే ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉండే శాఖలకు ప్రభుత్వ నిధులు విరాళం లతో సౌకర్యాలు కల్పించినంత మాత్రాన అది అభివృద్ధి ఎలా అవుతుందన్నారు. పి ఫోర్ అంటే ధనవంతులు నుండి సహాయాన్ని పేదలకు చేయడమని అయితే ఇక్కడ పేదలను కొట్టి ధనవంతులకు ఆస్తులను భూములను రఘురామకృష్ణ రాజు కట్టబెడుతున్నారన్నారు.ఉండి లో పి4 రివర్స్లో నడుస్తుందన్నారు. పాలకోడేరు లో ఇల్లు కూల్చి చేయడానికి అధికారులపై ఒత్తిడి తెచ్చి అధికార దుర్వినియోగంనకు యం.యల్.ఏ పాల్పడ్డారన్నారు అయితే ఇళ్ళు ఖాళీ చేయించడానికి నోటీసు ఆరు, ఏడు కింద ఇచ్చే అధికారం అధికార యంత్రాంగానికి లేదని హైకోర్టు చెప్పి స్టేటస్కో ఇచ్చిందన్నారు. కోర్టు ఇచ్చిన తీర్పును గౌరవించకుండా రఘు రామకృష్ణ రాజు అదే ప్రాంతంలోని కోర్టుకి వెళ్ళని ఇతర ఇళ్ళను దుర్మార్గంగా కూల్చి వేయించారన్నారు. వారికి ప్రత్యామ్నాయం చూపించలేదన్నారు. ఏ ఎస్ ఆర్ నగర్ లో ఉంటున్న 110 కుటుంబాల్లో 62 కుటుంబాలు వారికి మాత్రమే ఇళ్ల స్థలాలు గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో మంజూరు చేశారన్నారు అయితే అవి కూడా పూర్తిగా పేదలకు స్వాధీనం కాలేదని ప్రభుత్వం ఇళ్ళ నిర్మాణం కోసం రైతు నుండి భూమిని తీసుకుందని అయితే ఆ రైతు కోర్టుకు వెళ్లడంతో ఇళ్ళ స్థలాలు పెండింగ్లో ఉన్నాయన్నారు. పది పన్నెండు కుటుంబాలు చెందినవారు మాత్రమే ఇల్లు కట్టుకున్నారన్నారు. ఇల్లు ఈరోజు నిర్మించుకోవాలంటే లక్షలు ఖర్చు అవుతుందన్నారు బతకడానికి కష్టంగా ఉన్నా నేటి ఆర్థిక పరిస్థితుల్లో పేదలు ఇల్లు ఎలా కట్టుకుంటారని ఆయన ప్రశ్నించారు. ప్రత్యామ్నాయంగా ఇల్లు నివ్వకుండా కోర్టుకెళ్లిన వారి ఇళ్ళను సైతం దుర్మార్గంగా కూల్చి వేయించారన్నారు. కోర్టులో స్టే ఉన్న ఇళ్లను కూడా తొలగించారన్నారు. దీనిపై తాము కోర్టు వికారణ ధిక్కారణ నేరం కింద న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామన్నారు. చేపల చెరువులు ,రొయ్యల చెరువులతో కాలుష్యం పెరిగిపోతుందని, అలాగే గ్రామాల్లో పట్నాలలో మురుగునీటిని ట్రీట్మెంట్ చేసే యంత్రం కూడా లేని పరిస్థితుల్లో కాలుష్యం పేరుతో పాలకోడేరులో, ఉండి నియోజకవర్గంలోను ఇళ్ళు కూల్చివేయడం అన్యాయం అన్నారు. పేదల ఇళ్ల వెనుక ప్రభుత్వ పోరంబోకు ఎకరాల మీద మేర ఉన్నప్పటికీ వాటి జోలికి ఎందుకు వెళ్లడం లేదని రఘురాం కృష్ణంరాజును ప్రశ్నించారు వాటిని భూస్వాములకు వదలి పేదల ఇళ్లను కూల్చివేయడంలో అంతర్ధానం ఏమిటని ఆయన ప్రశ్నించారు. పాలకోడేరులో ఇళ్లను కూలకొట్టించడానికి కుముద వల్లి గ్రామంలో తన అనుచరుల చేత పార్టీ నాయకుల చేత పాలకోడేరు పేదల ఇళ్ల ద్వారా కాలుష్యం వస్తుందని కావాలనే రఘురామ కృష్ణంరాజు ఫిర్యాదులు, ఆందోళనలు చేయించారన్నారు.ఆకివీడులో ధనవంతులు ఆయన బంధువులు కట్టుకున్న కమర్షియల్ కాంప్లెక్స్ లకు రక్షణ ఎలా ఇచ్చారు,పేదల ఇళ్లను మాత్రం ఎలా కూల గొట్టించారు అన్న విషయం ప్రజలకు తెలియజేయాలని ఆయన కోరారు. పేదల ఇల్లు కూలకొట్టడానికి కోర్టు ఇచ్చిన యదాస్థితిని తొలగించడానికి ఒకవైపున అధికారులను రఘురాం కృష్ణంరాజు ఒత్తిడి చేస్తున్నారని మరోపక్క ధనవంతులు తమ బంధువుల ఆస్తుల కాపాడుకోవడానికి అధికార యంత్రం ద్వారా అభయం ఇస్తున్నారని గోపాలన్ ఆరోపించారు ఎమ్మెల్యే పేదలను ధనవంతులను పట్ల పరస్పర విరుద్ధంగా పక్షపాతం చూపిస్తున్నారు ధనవంతులకు కొమ్ము కాస్తున్నారన్నారు.

అభినవ దుర్యోధన పాత్ర చాలించు
ఆడింది ఆట పాడింది పాట అంటే కుదరదు
ఎంపీ గా నియోజకవర్గాన్ని 4సంవత్సరాలు వదిలేసి ఢిల్లీలో దాక్కున్న వ్యక్తివి మాకు చెపుతావా?.
విలువలు ఉన్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ను అనే అర్హత రఘురామ కు లేదు.
మీలాగా ఊసరవెల్లిలా పార్టీలు మారి, పదవికోసం పార్టీల గడపలు దగ్గర ప్రాకులాడే వ్యక్తి కాదు, ఆర్థిక నేరగాడు కాదు మా శ్రీనివాసరావు.
బతికిపోయావంటూ చేసిన తాటాకు చప్పుళ్ళకు, అక్రమ కేసులకు భయపడే వాళ్ళం కాదు కమ్యూనిస్టులం.
జిల్లాలో కాలుష్యానికి కారణాలు ఏంటో మేము చూపిస్తాము రండి.
ఇళ్ళు కూల్చడమే అభివృద్ధి అంటే ఎవరూ హర్షించరు.
పదవి అడ్డుపెట్టుకుని పిచ్చుకలపై బ్రహ్మాస్త్రాలా..
సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి.బలరాం.
ఉండి ఎమ్మెల్యే చేసేది అభివృద్ధి కాదు భూస్వాములతో వ్యాపారం.
ఆకివీడులో మీ కుటుంబ సభ్యులు అడ్డగోలుగా కట్టుకున్న కమర్షియల్ బిల్డింగులు కనబడవా?.
పేదలను దోచి పెద్దలకు పెట్టడం అభివృద్ధా.
ముంద దుంపగడపలో మృతిచెందిన బాలిక పోస్టుమార్టం రిపోర్ట్ బయటపెట్టండి.
నియంత పాలనను అడ్డుకుంటాం. ప్రజలు తరపున పోరాడుతాం.
సిపిఎం జిల్లా కార్యదర్శి జె ఎన్ వి గోపాలన్

## పాలకొల్లు వైసీపీ పట్టణ, మండలాల అధ్యక్షులు వీరే




పాలకొల్లు, ఏప్రిల్ 25, మనం ప్రతినిధి: పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పట్టణ మరియు పాలకొల్లు మండల, ఎలమంచిలి మండలం, పోడూరు మండలాలకు నూతన అధ్యక్షులను వైఎస్ఆర్సిపి అధిష్టానం నియమించింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. పాలకొల్లు పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షులుగా కోరాడ శ్రీనివాసరావు నియమితులయ్యారు. అలాగే పాలకొల్లు మండల వైయస్సార్సీపి అధ్యక్షులుగా పెన్మత్సా యేసు రాజు నియమితులయ్యారు. ఎలమంచిలి మండలం వైఎస్ఆర్సిపి అధ్యక్షులుగా ఉచ్చుల స్టాలిన్ నియమితులయ్యారు.పోడూరు మండలం వైఎస్ఆర్సిపి అధ్యక్షులుగా కొర్రపాటి వీరస్వామి నియమితులయ్యారు. నూతనంగా నియమితులైన పట్టణ,మండలాల వైఎస్ఆర్సిపి అధ్యక్షులకు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు,, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు.

## తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి



కైకలూరు ఏప్రిల్ 25 (మనం ప్రతినిధి కైకలూరు టౌన్ హాల్ ప్రాంగణంలో జాగృతి హై స్కూల్ వర్షకోత్సవ సంబరాలు అంబ్బారాన్ని అంటాయి ఈ కార్యక్రమాన్ని స్కూల్ సెక్రటరీ మరియు కరస్పాండెంట్ పానేం కిషోర్ బాబు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాజీ మ్మెల్సీ కమ్మిలి విఠల్, టీడీపి కో కన్వీనర్ లు బొమ్మనబోయిన విజయలక్ష్మి, తేరా రమేష్ టీడీపి మండల అధ్యక్షులు త్రినాధ్ రాజ్ కూటమి నాయకులు జక్కుల విజయ్ కుమార్ వీరాబత్తిన సుధా బోడావుల జగదీశ్, ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు. కూటమి నాయకులు మాట్లాడుతూ విద్యార్థులు గొప్ప గొప్ప చదువులు చదివి తల్లితండ్రులకు మంచిపేరు తీసుకురావాలని అలాగే క్రమశిక్షణతో విద్యను అభ్యసించి అందరికీ ఆదర్శంగా నిలవాలన్నారు. ఇంత భారిగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మమ్మల్ని ఆహ్వానించినందుకు పానేం కిషోర్ బాబు కు అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బందికి ధన్యవాదములు తెలిపారు. కిషోర్ బాబు మాట్లాడుతూ నా ఆహ్వానం మనించి వచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## చింతలూరు శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేద కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్



ఆయుర్వేద మందులు తయారీ విధానాలను పరిశీలించిన కలెక్టర్ మహేష్.





ఆలమూరు ఏప్రిల్ 25 మనం న్యూస్. స్థానిక మండల పరిధి లోని చింతలూరు శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేద నిలయ కేంద్రాన్ని శుక్రవారం అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సందర్శించి ఆయుర్వేద మందులు తయారీ విధానాలను పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన ముడి సరుకు లభ్యత ఎంతో ప్రాచుర్యం పొందిన ఆయుర్వేద మందులు ఎగుమతి అంశాలపై ని ర్వాహకులతో ఆరా తీశారు. అదేవిధంగా కేంద్రంలోని మందుల తయారీ ప్రయోగశాల మందుల నిల్వలు, గిడ్డంగులు, మందుల నాణ్యత ప్రమాణాలు, రిజిస్టర్లు అనుమతులు మందులు తయారీకి వినియోగించే పరికరాలు ఫార్ములాలు మిషనరీ ప్రాసెసింగ్ విధానాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన నిర్వాహకులను కేంద్రంలో ఏయే అనారోగ్యాలకు సంబంధించిన రకాల ఆయుర్వేద మందులను తయారు చేసి విక్రయిస్తున్నది అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద కోఆర్డి నేటర్ పిఆర్ కృష్ణన్, ఆర్డీవో పి శ్రీకర్, తాసిల్దార్ కేజే ప్రకాష్ బాబు, ఎంపీడీవో ఎ రాజు, పంచాయతీ కార్యదర్శి వీరన్న చౌదరి, వీఆర్వో రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రదాడి ఖండిస్తూ జనసేన ఆధ్వర్యంలో మానవహారం...



కుక్కునూరు, ఏప్రిల్ 25 ( మనం న్యూస్ ). జమ్ము కాశ్మీర్ లోని బైసరన్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హతమార్చడాన్ని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ ఈ దుశ్చర్యను ఖండించి, మృతులకు సంతాపం తెలియచేశారు. జనసేన పార్టీ పక్షాన మృతులకు సంతాపం తెలియచేస్తూ మూడు రోజులపాటు సంతాప కార్యక్రమాలు నిర్వహించాలని పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. అందులో భాగంగా స్థానిక ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆదేశాలు మేరకు స్థానిక మండల జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములిశెట్టి యుగంధర్ ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం నిరసన కార్యక్రమం చేపట్టి మానవహారం నిర్వహించారు.అనంతరం యుగంధర్ మాట్లాడుతూ ఉగ్రవాదం ను పూర్తిగా అంతమందించాలని మతం కనుక్కొని మరి మారణ హోమం సృష్టించిన వారికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తగిన బుద్ధి చెప్తుందన్నారు. పార్టీలకు అతితంగా ఉగ్రవాద చర్యలను ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఇలాంటి డాడీ చెయ్యాలి అనే ఆలోచన కూడా రాకుండా కూకటావేళ్ళతో పెగిలించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములిశెట్టి యుగంధర్, ఉపాధ్యక్షులు మంత్రి గోపాల కృష్ణ,మోదుంపురపు వెంకన్నబాబు, సీనియర్ నాయకులు తాండ్ర రవి ప్రసాద్, చల్ల కోటి నాయుడు, గ్రామ కన్వీనర్ లు గాడిద వెంకటేశ్వర్లు, నూకల వినోద్, రఫీ, సీతారామయ్య, రాఘవ, ధనుస్వామి,సాయి, గంధం నాగరాజు, బాబు తదితరులు పాల్గొన్నారు

మనం

శనివారం 26 - 04 - 2025

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం



కైకలూరు ఏప్రిల్ 25 (మనం ప్రతినిధి) ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరమని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కైకలూరు ట్రావెల్స్ బంగ్లా నందు నియోజకవర్గ పరిధిలోని సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో వైద్యం వరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. వివిధ గ్రామాల లబ్ధిదారులుకొండంగి గ్రామం బస్వానీ చిన్నారి రూ. 25,800/- లింగాల గ్రామం కాటే నిరీక్షణ రావు రూ. 71,900/- తాడినాడ గ్రామం నడింపల్లి ప్రసాద్ రాజు రూ. 1,29,303/- కొచ్చెర్ల గ్రామం. సాలాది లక్ష్మి మంగతాయారు రూ. 60,000/- ఆటపాక గ్రామం. సిద్ధాబత్తుల లక్ష్మి రూ. 64,718/- కలిదిండి గ్రామంవడుపు లావణ్య రూ. 22,163/- కైకలూరు గ్రామం. పఠాన్ సోఫియా రూ. 45,786/- కైకలూరు గ్రామం వడ్లమన్నాటి బాబురావు రూ. 1,00,000/- లేళ్ళపూడి గ్రామంకాగిత సాయి బాబు రూ. 70,205/-వీరికి చెక్కులను అందజేసినారు. ఈ కార్యక్రమంలో భలే యేసు రాజు, కొల్లి బాబి, బికేఎం నాని, పూల రాజి, మరియు ఎన్ డి ఏ కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# హైస్కూల్ విద్యార్థులకు వేసవి శిక్షణా శిబిరం నిర్వహణ



అమలాపురం ఏప్రిల్ 25 మనం ప్రతినిధి జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాలు అనుసరించి బాలుర ఉన్నత పాఠశాల అమలాపురం నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ రాజేశ్వరి ఆధ్వర్యంలో ప్రత్యేక వేసవి శిక్షణ శిబిరాలు పక్షం రోజులపాటు అన్ని సబ్జెక్టులకు రిసోర్స్ పర్సన్స్ ద్వారా తరగతులు నిర్వహించబడుతున్నాయి.తెలుగు రిసోర్స్ పర్సన్ గా ఉన్నత పాఠశాల కామనగరువు తెలుగు భాష ఉపాధ్యాయుడు బాలార్జున సత్యనారాయణ మాకే, పి మోహన రావు, కె.బాలకృష్ణ వ్యవహరిస్తున్నారు. క్యాంపు నిర్వహణను పరిశీలించేందుకు అమలాపురం మండల విద్యాశాఖ అధికారి టు యస్. దుర్గాదేవి శిబిరంను సందర్శించారు.విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా చూడాలని అన్ని సబ్జెక్టుల నందు ప్రత్యేక అంశాలను తెలియచేయాలని సూచించారు. తెలుగు తరగతుల నిర్వహణను పరిశీలించేందుకు తెలుగు స్టేట్ రిసోర్స్ పర్సన్ జిల్లా తెలుగు లాంగ్వేజ్ ఫోరం కోఆర్డినేటర్ జి.ప్రభావతి స్వయంగా హాజరై పరిశీలించారు.తెలుగు భాషా సామర్థ్యాలను పెంపొందించుకునేందుకు ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్స్ బాలార్జున సత్యనారాయణకు పలు సూచనలు చేసారు. పదవ తరగతిలో తెలుగు భాష ఉత్తీర్ణతకు విలువైన కార్యాచరణ ప్రణాళికను రూపకల్పన చేసి విద్యార్థుల ఉన్నతికి కృషి చేసిన సందర్భంగా అమలాపురం క్యాంపు తెలుగు భాష రిసోర్స్ పర్సన్స్ తరపున జి ప్రభావతిని సత్కరించి అభినందనలు తెలియజేశారు.

# సర్వీస్ రోడ్డు, సోలార్ లైట్ల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్

**నేషనల్ హైవే ప్రక్క గ్రామ ప్రజలకు తీరనున్న కష్టాలు.**

**ఎమ్మెల్యే సత్యానందరావు చొరవతో సర్వీస్ రోడ్డు,సోలార్ లైట్ల ఏర్పాటు గ్రీన్ సిగ్నల్.**



కొత్తపేట ఏప్రిల్ 25 మనం న్యూస్. నియోజకవర్గ పరిధిలోని హైవే ప్రక్క గ్రామ ప్రజలకు ట్రాఫిక్, రాత్రి వేళల్లో ప్రయాణికులకు కష్టాలు తొలగనున్నాయి. స్థానిక ఎమ్మెల్యే బండారు చొరవతో నేషనల్ హైవే రోడ్డు పరిధిలో సర్వీస్ రోడ్డు నిర్మాణం, సోలార్ లైట్ల ఏర్పాటుకు నిధులకు గ్రీన్ సిగ్నల్ రావడంతో ఈ పరిధిలోని గ్రామస్తులు, ప్రయాణికులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. నేషనల్ హైవే పై సర్వీస్ రోడ్లు, సోలార్ లైట్లు, డ్రైనేజి నిర్మాణము పని వివరములు మంజూరు కాబడిన నిధులు 1.మడికి మార్కెట్ నుండి చెముడులంక వైపుస సర్వీస్ రోడ్ రూ.13,79,44,094/-, 2.చెముడు లంక నుండి చొప్పెల్ల వైపు సర్వీస్ రోడ్, 3.చొప్పెల్ల లాకు నుండి మూలస్థానం వైపున సర్వీస్ రోడ్, 4.రావులపాలెం ప్రభుత్వ కాలేజిల వద్ద సర్వీస్ రోడ్ రూ.1,26,40,700/-, 5.చొప్పెల్ల వద్ద డబుల్ ఆర్మ్ సోలార్ లైట్లు 9 లైట్లు, 6.జొన్నాడ, ఆంజనేయస్వామీ గుడి వద్ద డబుల్ ఆర్మ్ సోలార్ లైట్లు 8 లైట్లు, 7.ప్రభుత్వ కాలేజి బస్ స్టాండ్ లోపలికి వెళ్ళు గెట్ వద్ద డబుల్ ఆర్మ్ సోలార్ లైట్లు, 9లైట్లు, 8.మల్లాయిదొడ్డి సెంటర్ వద్ద డబుల్ ఆర్మ్ సోలార్ లైట్లు 9 లైట్లు సంబంధించి పై అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు విజ్ఞప్తి మేరకు నిధులను విడుదల చేసినట్లుగాను, తొందరలో పనులను చేపట్టి పూర్తి చేయునున్నట్లుగా నేషనల్ హైవే ఆథారిటి అధికారులు తెలియచేసినారు.

## జోనల్ స్పోర్ట్స్ మీట్ లో నల్లజర్ల శ్రీ చైతన్య విద్యార్థులకు పతకాల పంట.



తాడేపల్లిగూడెం, ఏప్రిల్25,మనం న్యూస్పశ్చిమగోదావరి డివిజన్ లో జోనల్ లెవెల్ లో నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ లో స్థానిక నల్లజర్ల శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరచి వివిధ విభాగాలలో బంగారు పతకాలు కైవసం చేసుకున్నారని స్కూల్ ప్రిన్సిపాల్ ఆకుల రాంప్రసాద్ తెలియజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ మొత్తం 14 శ్రీ చైతన్య పాఠశాలలు నుండి వచ్చిన విద్యార్థులకు నిర్వహించారు. అందులో నల్లజర్ల శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు రన్నింగ్ రేస్, త్రో బాల్ మరియు షటిల్ లలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మరియు మ్యాచ్ ద రిలే గేమ్ లో విజయం సాధించిన విద్యార్థులకు పతకాలు మరియు సర్టిఫికెట్లను అందజేశారు.తమ పాఠశాలలో చదువుతో పాటుగా క్రీడలకు ప్రతీ వారం శిక్షణ ఇవ్వడం వలన తమ విద్యార్థులు ముందంజలో ఉంటున్నారని రీజనల్ ఇన్చార్జి ఉదయ్ భాస్కర్ అన్నారు.బహుమతులు గెలుచుకున్న విద్యార్థులను మరియు శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను అభినందించారు...

## శ్రీ చైతన్య విద్యార్థులను అభినందించిన డి ఈ ఓ సలీం భాషా .



కోనసీమ తాపేశ్వరం, ఏప్రిల్25,మనం న్యూస్.రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఎస్ ఎస్ సి ఫలితాలలో అద్భుత ప్రతిభ కనబరచి జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు మార్క్ 597 ను సాధించిన తాపేశ్వరం శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థినీ రామతులసి నీ జిల్లా ఉన్నతాధికారి సలీం భాషా గారు శాలువాతో సత్కరించి అభినందించారని స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మి నారాయణ తెలియజేశారు.ఈ సందర్భంగా ఆఫీసు లో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ కోనసీమ జిల్లా శ్రీ చైతన్య విద్యార్థులు 596,595,594,593,592,591,590 వంటి ఉత్తమ మార్కులు సాధించడం ఆనంద దాయకం అని అన్నారు.ఈ విద్యార్థులందరూ ముమ్మంది ఇంకా ఎన్నో గొప్ప విజయాలు సాధించాలని ఆశ భావం వ్యక్తం చేశారు.ర్యాంకులు సాధించిన విద్యార్థులను ,శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను మరియు తల్లి దండ్రులు కు శుభాకాంక్షలు తెలియజేశారు..

# ఉగ్రవాదుల దాడి పిరికిపంద చర్య




- కొత్తపేట జనసేన ఇన్చార్జి బండారు శ్రీనివాస్ ఆగ్రహం.
- ముష్కర మూకలను కఠినంగా శిక్షించాలని డిమాండు.
- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపుతో బారీ నిరసన ర్యాలీలు.
- భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు, అభిమానులు.




ఆలమూరు ఏప్రిల్ 25 మనం న్యూస్. విభిన్న మతాలు, వివిధ కులాల కలయికతో పటిష్టంగా ఉన్న భారత దేశ ఔన్నత్యాన్ని కాపాడేందుకు పౌరులందరూ ఒక్కొక్క సైనికుడిగ మారాలని అదే ఉగ్రదాడిలో అసువులు బాసిన పర్యాటకులకు ఘనమైన నివాళి అని కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి బండారు శ్రీనివాసు అన్నారు. జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం కోణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా ఆలమూరులో నల్ల కండువాలను ధరించి భారీ ర్యాలీ నిర్వహించారు. పాకిస్తాన్ డౌన్ డౌన్ భారతీయుల ఐక్యత వర్ధిల్లాలి%-% భారతమాతకు జై అంటూ నినాదాలు చేశారు. ఈసందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జి శ్రీనివాసు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వాన్ని నేరుగా ఎదుర్కొనలేని పాకిస్తాన్ పెంచి పోషిస్తున్న సీమాంతర ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో పెకలిస్తామని హెచ్చరించారు. భారత దేశ ఐక్యతను. సమగ్రతను ఈఉగ్రదాడులు ఏమీ చేయలేవన్నారు. దేశంలో అంతర్భాగమైన జమ్ము కాశ్మీర్లోని పహల్గామ్లో పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రదాడులు అమాయకమైన పర్యాటకులపై జరిపిన దాడి నీతి బాహ్యమైన పిరికపంద చర్యగా అభివర్ణించారు. ఈఉగ్రదాడిని ప్రధాని నరేంద్రమోదీ సీరియస్గా తీసుకుని ముష్కర మూకల ఏరివేతకు చర్యలు ప్రారంభించారన్నారు. ఈఉగ్రదాడికి చలించిపోయిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో మూడు రోజుల పాటు సంతాప దినాలను పాటించాలని, నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ శ్రేణులను ఆదేశించడం ఆయనకు దేశం పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. అనంతరం ఉగ్రదాడిలో అసువులు భాసిన 28 మంది పర్యాటకుల ఆత్మకు శాంతి కలగాలని కొద్దిసేపు మౌనం పాటించారు, మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

### జనసేన పార్టీ నేతృత్వంలో బారీ నిరసన ప్రదర్శనలు

జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని కొత్తపేట, రావులపాలెం, ఆలమూరు మండలాల్లో ఉగ్రదాడికి నిరసనగా బారీ ర్యాలీలు నిర్వహించినట్లు జనసేన పార్టీ అధినేత బండారు శ్రీనివాసు నేతృత్వంలో కొత్తపేటలో అశేష జనవాహిని మధ్య కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించగా రావులపాలెంలో మౌన దీక్ష చేపట్టి ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండించామన్నారు. అలాగే ఆలమూరులో నల్ల కండువాలతో నిరసన చేపట్టి మానవహారం చేపట్టామన్నారు. అలాగే ఆత్రేయపురంలో శనివారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టనున్నామన్నారు. ఈకార్యక్రమంలో నాలుగు మండలాల నుంచి వచ్చిన జనసేన నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీచైతన్య విద్యార్థులకు అభినందనలు వెల్లువ

పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 25,మనం న్యూస్ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 10వ తరగతి ఫలితాలలో ప్రథమ స్థానంలో నిలిచిన శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థి అంకం హేమంత సాయికి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా పాఠశాలలో 590 మార్కులపైన వచ్చిన హేమంత సాయి,చాందిని శ్రీవల్లి,అక్షయ సాహితీ,కె.లేఖనలకు అభినందన సభ నిర్వహించారు. శ్రీ చైతన్య స్కూల్ జీ.ఎం నాగేంద్ర, తాడేపల్లిగూడెం శాసన సభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వలవల బాబ్జి, రాష్ట్ర టీడీపీ ఆర్గనైజింగ్ కార్యదర్శి గొర్రెల శ్రీధర్, తాడేపల్లిగూడెం మున్సిపల్ కమిషనర్ ఏసు రాజు, పశ్చిమగోదావరి జిల్లా శ్రీ చైతన్య పాఠశాలల ఏ.జి.ఎం. సుంకర పార్థసారథి, ప్రిన్సిపాల్ ప్రసాద్ హేమంత సాయిని హృదయపూర్వకంగా అభినందించారు.అతని విజయం విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ప్రథమ స్థానం సాధించిన హేమంత్ సాయి కి అభినందనలు తెలిపారు.

### జిల్లా గర్వకారణంగా నిలిచిన హేమంత సాయి జీ.ఎం నాగేంద్ర

హేమంత సాయి ప్రదర్శించిన ప్రతిభ పట్ల గర్వంగా ఉంది. మా శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థి రాష్ట్ర స్థాయిలో పేరుగాంచడం ఆనందకరం. ఇది విద్యార్థి కృషికి, టీచర్ల మార్గదర్శనానికి ప్రతిఫలంగా భావిస్తున్నాను. మా సంస్థకు ఇది మరొక గర్వకారణం.

### హేమంత్ ప్రతిభ తాడేపల్లిగూడెం యువతకు ఆదర్శం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

జిల్లా గర్వకారణంగా నిలిచిన హేమంత సాయిని హృదయపూర్వకంగా అభినందించారు. ఇలాంటి ప్రతిభావంతులైన యువతను మరింత ముందుకు నడిపించేందుకు అందరం సహకరించాలి. తాడేపల్లిగూడెం నుంచి రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందడం సంతోషంగా ఉంది.

### తెలుగుదేశం భావజాలానికి ప్రతినిధిగా యువ ప్రతిభ వలవల బాబ్జి

హేమంత సాయి లాంటి యువ ప్రతిభను ప్రోత్సహించడం ద్వారా సమాజ నిర్మాణం లో భాగమవుతాం. అతని విజయాన్ని చూసి మరిన్ని విద్యార్థులు ప్రేరణ పొందుతారు. ఈ తరం విద్యార్థులు తెలుగుదేశం పార్టీ ఆశించిన అభివృద్ధికి ఆదారస్వరూపులవుతారు.

### నేటి యువత దేశ భవిష్యత్తు గొర్రెల శ్రీధర్

హేమంత సాయి సాధించిన విజయం యువతకు స్ఫూర్తిదాయకం. క్రమశిక్షణ, పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమే అన్నది అతని జీవితం నిరూపిస్తోంది. ఈ తరహా విద్యార్థులకు మనం వెన్నుతన్నుగా ఉండాలి.

### తాడేపల్లిగూడెంకు ఇది ఒక గౌరవం మున్సిపల్ కమిషనర్ ఏసు రాజు

ఒక పట్టణం పేరు మెరిపించగలిగే ప్రతిభను హేమంత సాయి ప్రదర్శించాడు. అతని లాంటి విద్యార్థుల ద్వారా సమాజంలో సానుకూల మార్పులు వస్తాయి. ఈ విజయానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర కూడా ప్రశంసనీయం.



### శ్రమకు వచ్చిన ఫలితమే ఈ విజయం ఏ.జి.ఎం సుంకర పార్థసారధి

హేమంత సాయి రోజువారీ అధ్యయనంలో చూపిన నిబద్ధతకు ఇది ఓ గుర్తింపు. చదువులో అభిరుచి కలిగిన పిల్లలకు సరైన మార్గదర్శనం లభిస్తే వారు ఎంతదూరమైనా చేరగలరని ఈ విజయమే చెబుతుంది.

### హేమంత సాయి ప్రతి విద్యార్థికి ఆదర్శం ప్రిన్సిపాల్ ఎస్.ఎస్.డి.ప్రసాద్

పాఠశాలలోనే మొదటి నుంచీ హేమంత్ చదువు పట్ల ఉన్న ఆశక్తి, క్రమశిక్షణ చూసి మేము ఎంతో ఆశాభావం కలిగి ఉన్నాం. ఈ రోజు ఆ విశ్వాసానికి న్యాయం జరిగింది. అతను మా పాఠశాలకు మాత్రమే కాక, సమాజానికి ఓ రోల్ మోడల్గా ఉన్నాడని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల కో-ఆర్డినటర్ రామారావు,డీన్ మూర్తి,సి ఇంచార్జి రాము,ఏ.ఓ.గంగరాజు,ఉపాధ్యాయ మరియు ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## టీటీడీ కళ్యాణ మండపం కు శంకుస్థాపన చేసిన పవన్ కళ్యాణ్, జ్యోతుల నెహ్రూ.



యు.కొత్తపల్లి ఏప్రిల్ 25 మనం న్యూస్ పిఠాపురం నియోజవర్గం యు.కొత్తపల్లి లో తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం నిర్మాణానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్, టీటీడీ పాలక మండలి సభ్యులు, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా మంగళ వాయిద్యాలతో, వేద పండితుల మంత్రోచ్ఛారణతో ఘనంగా స్వాగతం పలికి అనంతరం భూమి పూజ చేసి శిలా పథకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగేళ్ల ఉదయ శ్రీనివాస్, కాకినాడ రూరల్ శాసనసభ్యు పంతం నానాజీ, కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తుమ్మల బాబు, పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మ రెడ్డి శ్రీనివాస్, జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదులపై కేంద్ర కఠిన చర్యలు తీసుకోవాలి

**- ఉగ్రదాడిని నిరసిస్తూ కొవ్వత్తులతో వర్కింగ్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ...**




రాజమహేంద్రవరం, మనం న్యూస్, ఏప్రిల్ 25 :కశ్మీర్లోని పహల్గాంలో ఈనెల 22న జరిగిన ఉగ్ర దాడిని నిరసిస్తూ అమరులైన పౌరులకు వర్కింగ్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ నుండి జాంపేట మహాత్మాగాంధీ విగ్రహం వరకు ఆంధ్రజ్యోతి పాత్రికేయులు మోర్త సారధి, ఆంధ్రప్రభ పాత్రికేయులు గోపి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 22న కశ్మీర్ పహల్గంలో హిందూ పర్యాటకులపై ఉగ్రవాదులు చేసిన దాడి పిరికిపంద చర్యని, ఈ దాడులను చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, వారికి సహకరించిన పాకిస్తాన్ కు తగిన విధంగా బుద్ధి చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ దాడి ముమ్మాటికీ హిందువులపై జరిగిన దాడిగా గుర్తించాలన్నారు. దాడిలో అమరులైన పర్యాటకుల ఆత్మకు శాంతి చేకూరాలని, ఉగ్రవాదం నశించాలి.. భారత్ మాతా కు జై అంటూ నినాదాలు చేస్తూ అమరులైన కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని నినాదాలు చేస్తు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ నిరసన ర్యాలీ లో మనం దినపత్రిక సాయి రామ్, ఆంధ్ర జ్యోతి వీర్రాజు, గోదావరి తీరం ఎడిటర్ సోమేశ్వర రావు, కోస్తా సమయం శివన్నారాయణ(శివ), ఐ న్యూస్ బాబీ, విజయ్, సోమ శేఖర్, ప్రజావార్త గిరీష్, ఇండస్ విజన్ దామోదరం, అఖండ భూమి నాగరాజు, ఎస్టివి మురళి, ఆంధ్రప్రభ ఫోటోగ్రాఫర్ వీరబాబు, ప్రజాకాంక్ష మురళి, ఎన్ నైన్ శ్రీనివాస్, సాక్షి ఫోటోగ్రాఫర్ ప్రసాద్, సి న్యూస్ వీరబాబు, శ్రద్ధ వాణి రమేష్, రాంబాబు, జిల్లా వార్త మధు, చంటి తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో స్లాట్ సిస్టం రిజిస్ట్రేషన్లు

**జగ్గయ్యపేట సబ్ రిజిస్టర్ ఆర్ మనోహర్ నాయక్**

జగ్గయ్యపేట ఏప్రిల్ 25 మనం న్యూస్ శనివారం నుంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో స్లాట్ సిస్టం ద్వారా రిజిస్ట్రేషన్లు జరపనున్నట్లు జగ్గయ్యపేట సబ్ రిజిస్టర్ ఆర్ మనోహర్ నాయక్ తెలిపారు. శుక్రవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ జిల్లా రిజిస్ట్రార్ పీవీవి దుర్గాప్రసాద్ ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రతి సబ్ రిజిస్టర్ ఆఫీసులను శనివారం నుంచి స్లాట్ సిస్టం అమలులో ఉండ ను న్నట్లు తెలియజేశారు. శనివారం నుంచి ఎటువంటి దస్తావేజు అయినా సరే ముందుగా స్లాట్ బుక్ చేసుకొని ఆ సమయానికి వచ్చి ఓటిపిని అందించడంతో వారి యొక్క రిజిస్ట్రేషన్ అమలులోకి వస్తున్నట్లు సబ్ రిజిస్టార్ తెలియజేశారు. డిజిటల్ క్యూ మేనేజ్మెంట్ సిస్టంస్లాట్ బుకింగ్ ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని సబ్ రిజిస్టర్ మనోహర్ నాయక్ వివరించారు. స్లాట్ సిస్టం ఎలా నమోదు చేసుకోవాలి దాని వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ రిజిస్ట్రేషన్ చేసుకున్నందుకు రిజిస్ట్రేషన్ ల కోసంవచ్చేవారు వేచి ఉండే సమయం తగ్గుతుందని పారదర్శకత పెరుగుతుందని వివరించారు.

# మిల్క్ ఫ్యాక్టరీ బ్రిడ్జిపై ట్రాఫిక్ జామ్ వెంటనే స్పందించిన భవానిపురం ట్రాఫిక్ పోలీసులు



విజయవాడ ఏప్రిల్ 25 ( మనం ప్రతినిధి ) ట్రాఫిక్ సమస్య తలెత్తింది. అంతే ఈ సమాచారం అందుకున్న భవానిపురం ట్రాఫిక్ పోలీసులు వెంటనే పాల ఫ్యాక్టరీ బ్రిడ్జి వద్దకు చేరుకున్నారు. మిల్క్ ఫ్యాక్టరీ సమీపంలో ఉన్న సి వి ఆర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై శుక్రవారం రాత్రి ట్రాఫిక్ జామ్ అయ్యింది. కబేలా సెంటర్ నుంచి వై వి రావు సర్కిల్ వైపు బయలుదేరిన కార్గో వాహనం దారిలో మొరాయించింది. దాంతో ట్రాఫిక్ కి అంతరాయం కలిగింది. సమాచారం అందుకున్న భవానిపురం ట్రాఫిక్ విభాగం పోలీసులు ఆ ప్రాంతానికి పరుగులు తీశారు. యుద్ధ ప్రాతిపదికన క్రేన్ ని రప్పించి ఆ కార్గో వాహనాన్ని పక్కకు లాగించారు. నిముషాలు వ్యవధిలో ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టిన ట్రాఫిక్ పోలీసుల పనితీరు పట్ల స్థానికులు, వాహన చోదకులు హర్షం వ్యక్తం చేశారు.

## సజ్జల ని మర్యాదపూర్వకంగా కలిసి న చిర్ల



రావులపాలెం ఎప్పుడు 25 మనం న్యూస్ ఇటీవల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన చిర్ల జగ్గిరెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్, కన్వీనర్ సజ్జల రామకృష్ణ రెడ్డి ని తాడేపల్లి క్యాంప్ ఆఫీస్ వద్ద మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి ధన్యవాదాలు తెలియజేశారు.